# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 100 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 12 - ఏప్రిల్ - 2025


## నిరుద్యోగులకు అదిరిపోయే గుడ్ న్యూస్.. ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం కీలక ప్రకటన




- నిరుద్యోగులు ఆందోళన చెందవద్దని,,
- వారిని తమ ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి సీతక్క తెలిపారు.
- త్వరలోనే మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

వరంగల్ : తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో ఇవాళ(శుక్రవారం) మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్‌మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు.

## మూసీ పునరుజ్జీవంపై

# అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

- రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు మూసీ ప్రక్షాళన చేయాలన్న ముఖ్యమంత్రి
- బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమీక్ష
- హాజరైన ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు

హైదరాబాద్ : మూసీ పునరుజ్జీవంపై




## వచ్చే 3రోజులు తెలంగాణకు భారీ వర్ష సూచన - కానీ పగలు మాత్రం ఎండలే!!




- తెలంగాణ వర్ష సూచన – ఉరుములు మెరుపులతో కూడిన వానలు
- ఉదయం పూట సాధరణంగా ఉష్ణోగ్రతలు నమోదు
- రాష్ట్రంలో మూడు రోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,

హైదరాబాద్ : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం శుక్రవారం బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం

# కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

- రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలు నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తనదైన శైలిలో స్పందించారు.
- ఆ క్రమంలో కేటీఆర్ అరెస్ట్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కేసీఆర్ ఫ్యామిలీపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హైదరాబాద్, ఏప్రిల్ 11: ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్




ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

## కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేశ్ ఫోగాట్‌కు బీజేపీ ప్రభుత్వం రూ. 4 కోట్ల నగదు బహుమతి




- గతేడాది ఒలింపిక్స్ ఫైనల్లో అధిక బరువు కారణంగా డిస్ క్వాలిఫై అయిన రెజ్లర్
- అయినా ఆమెకు పతక విజేతలకు ఇచ్చే గౌరవాన్నే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
- వినేశ్‌కు ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం, నగదు బహుమతి వంటి మూడు ఆప్షన్లు ఇచ్చి సర్కార్
- నగదు బహుమతికే మొగ్గు చూపిన వినేశ్ ఫోగాట్
- దీంతో ఆమెకు రూ. 4 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్న బీజేపీ ప్రభుత్వం

## అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు..

# అమిత్‌షా బిగ్ స్టేట్‌మెంట్

- ★అన్నాడీఎంకేకు ఎలాంటి షరతులు, డిమాండ్లు లేవని అమిత్‌షా చెప్పారు.
- ★అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు.
- ★నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని,
- ★డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్,




చెన్నై: వచ్చే ఏడాది జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ఆన ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ చేయనున్నట్టు చెప్పారు.

**తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షుడుగా నైనార్ నాగేంద్రన్**

**అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం ఉండదు**

## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం..

# 80 మంది మృతి!





- బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలు
- మృతుల సంఖ్యపై మంత్రి విజయ్ కుమార్ ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం

అకాల వర్షాలు బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 80 మంది మృతిచెందినట్టు

## అన్నదాతలకు గుడ్‌న్యూస్

# మే నెల నుంచి రూ.20 వేలు

- ఏలూరు జిల్లా వడ్లమానులో బీసీ వర్గాలతో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదే అని వ్యాఖ్య
- బీసీల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామని, మోదీ, పవన్,
- విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షలు సాయం చేస్తున్నామని అన్నారు.
- అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, బ్యాచ్‌కు 500 చొప్పున కోచింగ్ ఇస్తామని వెల్లడించారు.
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని




అమరావతి: బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదే అని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీకి మొదట్నుంచీ వెన్నెముక బీసీ వర్గాలే అని చెప్పారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామని, మోదీ, పవన్, తాను కలిసి వెనుకబడినవర్గాల అభ్యున్నతికి పని చేస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం: కార్పొరేషన్లు పెట్టి మరీ బీసీ కులాలకు మేలు చేస్తున్నామని, ఎన్టీఆర్ హయాంలో బీసీలకు గురుకుల పాఠశాలలు వచ్చాయని గుర్తు చేశారు.

# ఓడిన చోటే గెలిచి చూపించా

**బాధ, ఆవేదనతో పెరిగిన కసి నుంచే మంగళగిరి అభివృద్ధికి శ్రీకారం.**




- మంగళగిరిలో గెలవలేని వాడివి ఇంకేం మాట్లాడతావ్ అని ఎగతాళి చేశారని..
- కొడుకుని కూడా గెలిపించుకోలేకపోయాడని చంద్రబాబును అవమానించారని మంత్రి లోకేష్ అన్నారు.
- ఓడిన చోట నుంచే అన్ని వర్గాల ప్రజల కోసం కష్టపడ్డానని తెలిపారు.

అమరావతి, ఏప్రిల్ 11: అవినీతిరహిత పాలనను చిత్తశుద్ధితో అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో నాలుగవ రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పేదలకు మంత్రి లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. భోజన విరామం అనంతరం తాడేపల్లిలోని

## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం..
# 80 మంది మృతి!

మొదటి పేజి తరువాయి

ఆ రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ మండల్ శుక్రవారం తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలు, పిడుగుల వల్ల భారీగా ప్రాణనష్టం జరిగిందని చెప్పారు. అలాగే పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం నితీశ్ కుమార్ కూడా భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల విచారం వ్యక్తం చేశారు. అటు రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు, ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్ రాష్ట్రంలో అకాల వర్షాలు సృష్టిస్తున్న బీభత్సంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సరైన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం తీవ్రంగా బాధించిందని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆకస్మిక వర్షాల కారణంగా గోదుమ రైతులు తీవ్రంగా నష్టపోయారని, గోదాములలో దాచిన పంట కూడా నాశనమైందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని, వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## వచ్చే 3రోజులు తెలంగాణకు భారీ వర్ష సూచన
# - కానీ పగలు మాత్రం ఎండలే!!

మొదటి పేజి తరువాయి

అదే ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుంచి 1.5 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. రాష్ట్రంలో మూడు రోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా కొనసాగే అవకాశం ఉందని వివరించారు. తెలంగాణకు ఆనుకొని ద్రోణి ఏర్పడిందని, ఉపరితల అవర్తనం కారణంగా రాష్ట్రంలో తేమ గాలులు వీస్తున్నాయని శ్రీనివాస్ తెలిపారు. అవి వీయటం వల్ల మేఘాలు ఏర్పడి సాయంత్రం వర్షాలు పడుతున్నాయని వివరించారు. తిరిగి ఉదయం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు, నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. "రాజస్థాన్ నుంచి కోస్తాకు వెళ్తున్న ఉపరితల అవర్తనం కారణంగా తెలంగాణలో వానలు పడే అవకాశముంది. ఈ సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు, జల్లులు పడతాయి. రాబోయే నాలుగు రోజులు కూడా గత 30 ఏళ్ల నుంచి ఉష్ణోగ్రతలకు అటుఇటుగా 1 డిగ్రీ పెరిగే అవకాశముంది." – శ్రీనివాస్, వాతావరణశాఖ అధికారి అలా పిడుగులు ఏర్పడతాయి : ద్రోణి, ఉపరితల అవర్తనం కారణంగా తేమ గాలుల ప్రవేశించి వర్షాలు కురుస్తున్నాయన్న ఆయన వాతావరణంలోని వేడిని తగ్గించే అంత తేమ గాలులు వీయడం లేదని వివరించారు. మేఘాల్లో అనిశ్చతి ఏర్పడం, మరోవైపు తేమగాలులు నీటి బిందువులుగా ఏర్పడి, మంచుగా మారుతాయి, అప్పుడు వాటికి పాజిటివ్, నెగటివ్ ఛార్జీలు డెవలప్ అవుతాయని, దీని డిశ్చార్జీనే మెరుపు, పిడుగులు అంటారని తెలిపారు. ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## నిరుద్యోగులకు అదిరిపోయే గుడ్ న్యూస్..
## ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు: మంత్రి కొండా సురేఖ

60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## మూసీ పునరుజ్జీవంపై
## అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయ్యేలోపు మూసీ ప్రక్షాళన పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇప్పటివరకు పనులు ఎంత వరకు వచ్చాయనే విషయాన్ని అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులపై ఆరా తీశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు.. అమిత్‌షా బిగ్ స్టేట్‌మెంట్

మొదటి పేజి తరువాయి

అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటుచేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేశ్ ఫోగాట్‌కు
## బీజేపీ ప్రభుత్వం రూ. 4 కోట్ల నగదు బహుమతి

మొదటి పేజి తరువాయి



భారత మాజీ రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేశ్ ఫోగాట్‌కు హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం రూ. 4 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది. గతేడాది ఒలింపిక్స్‌లో 50 కిలోల కేటగిరీలో అధిక బరువు కారణంగా వినేశ్ ఫైనల్లో డిస్ క్వాలిఫై కావడంతో తృటితో పతకం చేజార్చుకున్న విషయం తెలిసిందే. అయితే, ఆమెకు పతక విజేతలకు ఇచ్చే గౌరవాన్నే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో వినేశ్ ముందు ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం, నగదు బహుమతి వంటి మూడు ఆప్షన్లను హర్యానాలోని బీజేపీ సర్కార్ ఉంచింది. మూడింటిలో ఏది కావాలో ఎంచుకోవాలని సూచించగా ఆమె నగదు బహుమతికే మొగ్గు చూపారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వినేశ్‌కు రూ. 4 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇవ్వనుంది. కాగా, వినేశ్ ఫోగాట్ గతేడాది జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున జులానా నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక ఆమె పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే... వినేశ్‌కు ప్రముఖ రెజ్లర్ సోమ్‌వీర్ రాఠీతో వివాహమైంది. ప్రస్తుతం ఆమె నికర ఆస్తి విలువ సుమారు రూ. 40 కోట్లు ఉంటుందని సమాచారం. ఆమెకు హర్యానాలోని ఖారో?డాలో రూ.2 కోట్ల విలువైన విలాసవంతమైన ఇల్లు ఉంది. అలాగే రూ.1.8 కోట్ల విలువైన మెర్సిడెస్ జీఎల్ఈ, వోల్వో ఎక్స్‌సీ60 వంటి లగ్జరీ కార్లు కూడా ఉన్నాయి.

# ఓడిన చోటే గెలిచి చూపించా

మొదటి పేజి తరువాయి

మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. దీంతో ఈరోజు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధ, ఆవేదనతో పెరిగిన కసి నుంచే మంగళగిరి అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. మంగళగిరిలో గెలవలేని వాడివి ఇంకేం మాట్లాడతావ్ అని ఎగతాళి చేశారని.. కొడుకుని కూడా గెలిపించుకోలేకపోయాడని చంద్రబాబును అవమానించారని అన్నారు. ఓడిన చోట నుంచే అన్ని వర్గాల ప్రజల కోసం కష్టపడ్డానని తెలిపారు. 91వేల మెజారిటీతో గెలిపించిన ప్రజలు తనపై ఇంకా బాధ్యత పెంచారన్నారు. 'నా గౌరవం, పరువు కాపాడిన మంగళగిరి ప్రజల్ని గుండెల్లో పెట్టుకుని ఏ లోటు లేకుండా చూసుకుంటా' అని స్పష్టం చేశారు. వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని మంగళగిరి ప్రజలకు ఆస్తిగా పంచుతున్నామన్నారు. స్వచ్ఛతతో సహా అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు కలిసి కట్టుగా పని చేద్దామని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

### సహజీవనం చేసి పట్టించుకోలేదంటూ ఓ మహిళ దారుణం

కాగా.. (శుక్రవారం) ఉదయం రత్నాలచెరువుకు చెందిన 600 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు మంత్రి లోకేష్. ఆపై మాట్లాడుతూ.. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ




నిలబెట్టుకుంటూ మీ లోకేష్ మీ ముందు నిలబడుతున్నారన్నారు. మంగళగిరి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి 13న శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే.. అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం జీవితాన్నే మార్చేసిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# అన్నదాతలకు గుడ్‌న్యూస్ - మే నెల నుంచి రూ.20 వేలు

మొదటి పేజి తరువాయి

మత్స్యకార కుటుంబాలకు 9 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని, విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షలు సాయం చేస్తున్నామని అన్నారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసే వారికి అండగా ఉన్నామని తెలిపారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, బ్యాచ్‌కు 500 చొప్పున కోచింగ్ ఇస్తామని వెల్లడించారు. ఆదరణ–3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. ఉచితంగా సోలార్ ప్యానెల్స్: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్న చంద్రబాబు, నేతన్నలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50 వేలు ఇస్తామని, ఎస్సీలకు ఇంటిపై ఏర్పాటుకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఇస్తున్నామన్నారు. నూజివీడు నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని పార్థసారథిని కోరుతున్నానని అన్నారు. అప్పులు చేసి అవినీతి చేస్తే ఆ సమాజానికి మనుగడ ఉండదని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఉందని, ఖజానాలో డబ్బు లేదని తెలిపారు. తాను చేసిన పనులు చరిత్రలో ఎప్పటికీ ఉండిపోతాయన్న చంద్రబాబు, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని చెప్పారు. త్వరలో తల్లికి వందనం:



రూ.64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి రూ.10 వేలు, రూ.15 వేలు ఇస్తున్నామని వెల్లడించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడ్డారంటే డ్వాక్రా సంఘాలే కారణమని, త్వరలో తల్లికి వందనం కింద ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రమంగా జనాభా తగ్గిపోతోందని, ప్రతి కుటుంబానికీ పిల్లలే ఆస్తి అనేదాన్ని దంపతులు గుర్తించాలన్నారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ వచ్చాకే వెనకబడిన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. రైతులకు విడతలవారీగా రూ.20 వేలు: ఉద్యోగాల్లో 33, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని, జిల్లాల వారీగా బీసీ భవన్లకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత వెనకబడిన వర్గాల సంక్షేమమే అని చెప్పారు. ఈ ఏడాది లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని, రైతులకు అండగా ఉంటామని, వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని అన్నారు. మే నెల నుంచి రైతులకు విడతలవారీగా రూ.20 వేలు ఇస్తామని వెల్లడించారు. తప్పులు చేసేవారిపట్ల చండశాసనుడిగా ఉంటా: సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరిరోజు అని హెచ్చరించారు. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటానని, వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో భాగంగా వడ్లమానులో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు చేరుకుని, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

# కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం



చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్ని వేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# నవకల్పనలే ప్రగతికి సోపానాలు!

మన చిన్నారులు, యువతలో శాస్త్రవిజ్ఞానం పట్ల అనురక్తినీ... దేశాభివృద్ధికి సైన్స్, సాంకేతికతలను చోదకశక్తులుగా ఉపయోగించాలన్న ఆసక్తినీ మరింతగా పెంపొందించాలి. పరిశోధన, నవకల్పనలను జోరెత్తించాలి. మన చిన్నారులు, యువతలో శాస్త్రవిజ్ఞానం పట్ల అనురక్తినీ... దేశాభివృద్ధికి సైన్స్, సాంకేతికతలను చోదకశక్తులుగా ఉపయోగించాలన్న ఆసక్తినీ మరింతగా పెంపొందించాలి. పరిశోధన, నవకల్పనలను జోరెత్తించాలి. తద్వారా యువతీ యువకులను 'వికసిత్ భారత్' సాధకులుగా తీర్చిదిద్దవచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లు రానురాను ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ఏ దేశమైనా ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఇటువంటి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి. ఎందుకంటే పరిశోధన, నవకల్పనలతోనే కొత్త తరహా ఉద్యోగాలు, వ్యాపారాలను సృష్టించగలుగుతాం. ఎప్పటికప్పుడు పరిశోధన ఫలాలను అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, గిరాకీని పెంచుకోవడం ద్వారా అంతర్జాతీయ విపణిలో పోటీపడే శక్తిని సమకూర్చుకోగలుగుతాం. ఈ నేపథ్యంలోనే శాస్త్ర సాంకేతిక రంగంలో పరిశోధన–అభివృద్ధి(ఆర్అండ్‌డీ)కి ఇండియా నిధులు పెంచుతోంది. 2010–11లో ఇందుకు రూ.60,197 కోట్ల స్థూల వ్యయం కాగా, 2020–21కల్లా అది రూ.1,27,381 కోట్లకు పెరిగింది. భారతదేశ ఆర్అండ్‌డీ వ్యయం దశాబ్దంపాటు జీడీపీలో 0.7శాతం దగ్గరే నిలిచిపోయింది. సాటి 'బ్రిక్స్' దేశాలైన దక్షిణాఫ్రికాలో అది 0.83శాతం, బ్రెజిల్‌లో 1.16శాతంగా ఉంది. ఇప్పుడిప్పుడే భారత్ కూడా ఎక్కువ నిధులను ఆర్అండ్‌డీకి కేటాయిస్తుండటం హర్షణీయం.

### రాశి కన్నా వాసి ముఖ్యం

విద్యాలయాలు ప్రచురించే పరిశోధనా పత్రాల సంఖ్యలో ఇండియాది నాలుగో స్థానం. 2024 క్వాకరెల్లి సైమండ్స్(క్యూఎస్) ఉత్తమ వర్సిటీల జాబితాలో 69 భారతీయ విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో మొదటి స్థానం దిల్లీలోని జేఎన్‌యూది. ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎస్సీ, ఎయిమ్స్‌లు పరిశోధన–అభివృద్ధికి తమవంతుగా ఊతమిస్తున్నాయి. 2017–22 మధ్యకాలంలో భారత్‌లో పరిశోధనా పత్రాలు 54శాతం మేర పెరిగాయి. ప్రపంచంలో అత్యధికంగా పీహెచ్‌డీలు మంజూరైన దేశాల్లో భారత్ మూడో స్థానాన్ని ఆక్రమిస్తోంది. అయితే, రాశికన్నా వాసి పెరగడం ముఖ్యమని ఇక్కడ గ్రహించాలి. ప్రపంచ మేధా హక్కుల సంస్థ(విపో) ప్రచురించే అంతర్జాతీయ నవీకరణ సూచీలో మొత్తం 133 దేశాలకుగాను భారత్ 2020లో 48వ స్థానంలో నిలిచింది. నిరుడు 39వ స్థానానికి చేరింది. పేటెంట్ దరఖాస్తుల సమర్పణలోనూ భారత్ ముందంజ వేస్తోంది. 2023లో 64,480 దరఖాస్తులతో ఆరో స్థానాన్ని ఆక్రమించింది. నేడు చైనా, అమెరికా, జపాన్, దక్షిణ కొరియాలు మేధా హక్కుల సాధనలో అగ్రగాములుగా నిలుస్తున్నాయి. భారత్ కూడా ఈ విషయంలో ముందడుగు వేస్తోంది. 2023 మార్చి నుంచి 2024 మార్చి వరకు ఇండియా పేటెంట్ కార్యాలయం 1,01,311 పేటెంట్లను మంజూరు



చేసింది. భారత్‌లో మంజూరైన పేటెంట్లు లక్ష మార్కును దాటడం ఇదే మొదటిసారి. స్వదేశీ పేటెంట్ల దాఖలులో భారత్ ప్రపంచంలోనే ఏడో స్థానాన్ని ఆక్రమిస్తోంది. దీని వెనక ప్రభుత్వ ప్రోత్సాహం ఉందన్నది వాస్తవం. చంద్రయాన్, మంగళయాన్‌లతో సత్తా చాటుకున్న ఇండియా– నేడు అంతరిక్ష అన్వేషణలో అగ్రగామి దేశాల సరసన సగర్వంగా నిలుస్తోంది. సంపన్న దేశాల శాటిలైట్లను ప్రయోగించి ఆదాయాన్ని ఆర్జిస్తోంది. పీఎస్ఎల్వీ వంటి రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి సార్క్ దేశాల ఉపగ్రహాలనూ నిర్ణీత కక్ష్యల్లో ప్రవేశపెట్టడానికి సర్వసన్నద్ధంగా ఉంది. ఔషధ, బయోటెక్నాలజీ, రక్షణ, అణుశక్తి వంటి రంగాల్లోనూ అద్భుత విజయాలను నమోదు చేస్తూ తన శాస్త్రపరిశోధనా పటిమను చాటుకుంటోంది. భారత్ నిరుడు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ప్రపంచంలోనే తొలిసారిగా వ్యోమనౌకను దించిన ఘనతను సొంతం చేసుకుంది. వ్యోమగాములను కక్ష్యలోకి పంపడానికి గగన్‌యాన్ ప్రాజెక్టుతో ముందుకెళ్తోంది. 2024లో క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు ముందడుగు వేశారు. అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలసి మలేరియా టీకా రూపకల్పనలో విజయం సాధించారు. హరిత హైడ్రోజన్ రంగంలోనూ భారత్ నిరుడు మంచి పురోగతి సాధించింది. అయితే, మనం సాధించాల్సింది ఇంకా చాలా ఉంది.

### స్వాప్నికులు సారథులుగా మారాలి...

శాస్త్రసాంకేతిక పరిశోధనల్లో నేడు ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. అపార సమాచార రాశిని అత్యంత కచ్చితత్వంతో, వేగంగా విశ్లేషించి శాస్త్రవేత్తలకు చేదోడుగా నిలుస్తోంది. ఏఐ అందించే అవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకోవాలి. మన విద్యారంగం భావి పరిశోధకులను తయారు చేయాలి. ప్రకృతి రహస్యాలను విప్పే ప్రజ్ఞావంతులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలి. స్వాప్నికులు సాధకులు కావాలి. 2047కల్లా వికసిత భారత్ లక్ష్య సాధనకు వారిని సారథులుగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కలిసికట్టుగా ఆర్అండ్‌డీలో పెట్టుబడులు పెంచి, నాణ్యమైన కార్మిక బలగాన్ని, నిపుణుల సేనను తయారు చేయాలి. పరిశ్రమలూ విద్యావేత్తలు కలిసి దీన్ని ఒక యజ్ఞంలా చేపట్టాలి. మన విద్యా విధానాన్ని అత్యాధునికంగా, ఫలవంతంగా తీర్చిదిద్దడానికి పునరంకితం కావాలి.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# ఆ'నల్లదనం'లో విశ్వ సౌందర్యం

'నాకు నాలుగేళ్ల వయసులో, నన్ను మళ్లీ గర్భంలోకి పంపించి, నలుపు రంగు తీసేసి తెల్లగా, అందంగా మార్చగలవా అని మా అమ్మను అడిగాను. నల్ల రంగులో పుట్టకపోవడమే మంచిది అన్న అభిప్రాయాలను వింటూనే నా జీవితంలో యాభై సంవత్సరాలు గడిపేశాను'%-% తన శరీర ఛాయపై ఒక అవమానకరమైన వ్యాఖ్యకు ప్రతిస్పందనగా కేరళ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శారదా మురళీధరన్ ఒక సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌లోని వ్యాఖ్య అది. ఒక ఉన్నత పదవిలో ఉన్న ఆ విద్యావతి వ్యాఖ్య మన ప్రజాసంస్కృతిలో ఒక ప్రాముఖ్యం గల సందర్భం. కోట్లాది భారతీయ మహిళల (చాలా మంది పురుషుల) మనసులోని మూగవేదన, నిత్య జీవితంలో అనుభవిస్తున్న బాధలు, యాతనలను గుండె లోతుల్లోంచి వచ్చిన మాటల్లో శారద వ్యక్తం చేశారు. ఇటువంటి బాధాకర విషయాన్ని అంగీకరించేందుకు మీకు మనోబలం ఉండాలి. ఆ సత్యాన్ని బహిరంగంగా చెప్పేందుకు మీకు ధైర్యముండాలి. అందుకు మీకు విశేష అధికారం, మాట్లాడగల శక్తి, చెప్పిన దాన్ని వింటారనే భరోసా మీకు ఎంతైనా అవసరం. అటువంటి మానసిక క్లేశానికి గురయినవారు ఆ వ్యాకులత నుంచి విముక్తి పొందగలరనడానికి శారద వ్యాఖ్యలే తార్కాణం. కచ్చితంగా 65 సంవత్సరాల క్రితం (మార్చి 1960లో) రామ్ మనోహర్ లోహియా 'స్కిన్ కలర్ అండ్ బ్యూటీ' (చర్మం రంగు, అందం) అన్న ఒక అసాధారణ వ్యాసాన్ని రాశారు. 'రంగు నిరంకుశత్వం'పై విమర్శకు పథనిర్దేశం చేసిన రచన అది. స్త్రీ అందాన్ని శ్వేత వర్ణంతో ముడిపెట్టే ఆలోచనా ధోరణులను బద్దలు చేసేందుకు లోహియా ఆ వ్యాసం ద్వారా ప్రయత్నించారు: ప్రేమించే మహిళ, ప్రేమించబడే మహిళ నల్లగా ఉన్నా లేదా తెల్లగా ఉన్నా నక్షత్రకాంతిమయమైన ఆకాశం సౌందర్యంతో ప్రకాశిస్తుంది' అని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో శారద పోస్ట్‌ను, లోహియా వ్యాసంతో కలిపి చదివినప్పుడు తెల్ల చర్మం కోసం వెర్రి ఆరాటం అంత తేలికైన వ్యవహారం కాదని నాకు అర్థమయింది. చర్మం రంగు నల్లగా ఉన్నవారిపై దురభిప్రాయాలు మనకాలంలో ఇంకా ప్రబలంగా ఉన్న సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల స్వభావాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పడుతాయి. శరీర ఛాయపై ఈ చర్చలోని చాలా అంశాలను ఇటీవల ఒక విద్వత్ గ్రంథం '%ఫ్ట్రువ =శీబ్‌శ్రీవఁస్త్రవ జశీఎజుఖఅశీల్ శీ దీముఖ్‌ఎ్రాశీశ్రీఁఅఎం%' ప్రస్తావించింది. %మీుఖఇ-అవ ూవవసం జతీుఖఅస్త్ర% ఆ గ్రంథం ప్రారంభ వాక్యాలలోనే ఆ అంశాలను ఇలా సంక్షేపించారు: 'అందం రాజకీయ సంబంధమైన వ్యవహారమే. విజేతలు కోరుకునే బహుమానమది. కురూపితనం అనేది సామాజికంగా ఉన్నతస్థాయిలో ఉన్నవారు తమ ఆధిక్యతను, తమకంటే తక్కువ వారు అని భావిస్తున్న వర్గాలపై ప్రయోగించే ఆయుధం'. సౌందర్యాత్మక తీర్పుపై ఇటువంటి రాజకీయ అభిప్రాయాన్నే లోహియా వ్యక్తం చేశారు: రాజకీయాలు సౌందర్యాత్మకతను ప్రభావితం చేస్తాయిబీ అధికారం సైతం, ముఖ్యంగా పోటీలేని అధికారం చాలా అందంగా కనిపిస్తుంది'. 'నల్లదనంపై దరభిప్రాయాలు' అని శషబిషలు లేకుండా తాను పేర్కొన్న దృగ్విషయంపై శారద వ్యాఖ్యలు స్పష్టంగా ఎత్తి చూపాయి. 'పక్షపాతం కేవలం నలుపునకు వ్యతిరేకంగా మాత్రమే కాదు... చర్మం నల్లగా ఉండడం గురించి, అదేదో సిగ్గు పడాల్సిన విషయంలా.. నలుపు కేవలం ఒక రంగు కాదు, నలుపు అనేది మంచిది కాదు, నలుపు చల్లని నిరంకుశత్వం, ఒక గాఢాంధకారం' అని ఆమె అన్నారు. ఎటువంటి రూపకాలంకారాలకు పోకుండా శుద్ధ నల్లదనాన్ని ఆమె అంగీకరించారు. సొంతం చేసుకున్నారు. 'నేను నల్లదనాన్ని తవ్వుతున్నాను' (ఐ డిగ్ బ్లాక్) అని ఆమె వ్యాఖ్యానించారు. ఇది అమెరికన్ నల్లజాతి ప్రజల పోరాట సంస్కృతి స్ఫూర్తితో చేసిన వ్యాఖ్య. అమానుష అణచివేతకు వ్యతిరేకంగా నిరసనలు ఎల్లప్పుడూ బాహ్య సమాజాల నుంచి ఉత్తేజం పొందడం కద్దు. అమెరికా నల్లజాతి ప్రజల నిరసనోద్యమాలను లోహియా పూర్తిగా సమర్థించారు. ఆ ఉద్యమకారులకు ఆయన స్నేహితుడు. అమెరికాలో జాతిపరమైన చీలికలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళనలో పాల్గొని ఆయన అరెస్ట్ అయ్యారు. ఒక విరుద్ధ వాస్తవాన్ని వెల్లడించేందుకు ఆయన నేరుగా నీగ్రో (అప్పటికి ఇంకా వాడుకలో ఉన్న మాట)ను ప్రస్తావించారు: ఆఫ్రికా నీగ్రోలు యూరోపియన్ శ్వేతజాతీయులవలే ప్రపంచాన్ని పరిపాలించినట్టయితే స్త్రీ అందచందాలకు సంబంధించిన ప్రమాణాలు నిస్సందేహంగా భిన్నంగా ఉండేవి'. కవులు, వ్యాసకర్తలు నీగ్రో మృదువైన చర్మం గురించి సౌందర్యాత్మక పెదవులు, ముక్కు గురించి మాట్లాడేవారు'. 'నల్ల రంగులో పుట్టకపోవడమే మంచిది అన్న అభిప్రాయాలను వింటూనే నా జీవితంలో యాభై సంవత్సరాలు గడిపేశాను' అని శారద వ్యాఖ్యానించారు. 'నల్ల రంగులో ఉండే స్త్రీలు ఎలా వ్యాకులత, ఆత్మన్యూనతా భావంతో పెరుగుతారో' లోహియా మనకు గుర్తుచేశారు. ఒక సర్వవ్యాపక వాస్తవాన్ని గుర్తించేందుకు వారు చెప్పిన విషయాలు మనకు తోడ్పడుతాయి. సమాజంలో ప్రబలంగా ఉన్న అభిరుచులకు మార్కెట్‌లే మంచి కొలమానాలు. ముఖ్యంగా వివాహ వేడుకలకు సంబంధించిన వస్త్రాలు, ఆభరణాలుబీ అందాన్ని ఇనుమడించే ఉత్పత్తుల మార్కెట్లు అందుకు నిదర్శనాలు. భారతదేశ చర్మ సౌందర్య ఉత్పత్తులలో సగం స్కిన్ %-%వైట్నెర్సే కావడం గమనార్హం. వీటి విలువ వార్షికంగా 35 నుంచి 40 వేల కోట్ల రూపాయల మేరకు ఉంటుంది. ఇది ఏటా 6శాతం చొప్పున పెరుగుతుంది. అందంగా ఉన్నది ఏదైనా ఒక సానుకూలతను సంతరించుకుంటున్నది. నల్లదనానికి అన్నీ విరుద్ధాలే. నలుపుపై దురభిప్రాయాలు మన ప్రజాసంస్కృతిలో పూర్తిగా ఇంకిపోయి ఉన్నాయి.

# పంతం నెగ్గించుకున్న ఎన్డీయే



ఎవరు ఎంతగా వ్యతిరేకించినా వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారబోతోంది. అంతా సవ్యంగా ఉన్నప్పుడు ఎవరైనా స్వోత్కర్షలకు పోవచ్చు. కానీ క్లిష్ట సమయాలే ఎవరేమిటన్నది నిగ్గుదేలుస్తాయి. బిల్లు పార్లమెంటులో గట్టెక్కడం మాట అటుంచి టీడీపీ ఇన్నాళ్లుగా వేస్తున్న సెక్యులర్ వేషాలకు తెరపడింది. టీడీపీ, జేడీ(యూ)ల మద్దతు లేనిదే కేంద్రంలో ప్రభుత్వాన్నే నడపటం సాధ్యం కాని దీనస్థితిలోవున్న ఎన్డీయే సర్కారు... ఇప్పుడు వక్ఫ్ బిల్లుపై సునాయాసంగా తన పంతం నెగ్గించుకోవటం ఎలా సాధ్యమైందో అందరికీ తేటతెల్లమైంది. వీరితోపాటు మొదట వీరావేశంతో మాట్లాడిన ఒడిశాకు చెందిన బీజేడీ ఆఖరి నిమిషంలో స్వరం మార్చి పార్టీ ఎంపీలకు స్వేచ్ఛనిస్తున్నట్టు ప్రకటించటం ప్రభుత్వానికి కలిసొచ్చింది. నిరుడు ఆగస్టులో ఈ బిల్లు ప్రవేశపెట్టి ఆదరా బాదరాగా ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం తహతహలాడినా విపక్షాలు తీవ్రంగా ప్రతిఘటించటంతో దీన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) పరిశీలనకు పంపక తప్పలేదు. ఎన్డీయే సర్కారు ఏర్పాటైన పదేళ్లలో ఒక బిల్లు జేపీసీకి వెళ్లటం అదే ప్రథమం. రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల అనంతరం పెరిగిన బలం వల్లనైతేనేమి, ఏపీకి చెందిన కొందరు దిగజారుడు ఎంపీలతో రాజీనామాలు చేయించటం వల్లనైతేనేమి అప్పటితో పోలిస్తే ఇప్పుడు రాజ్యసభలో ఎన్డీయే బలం పెరిగింది. అందుకే వక్ఫ్ బిల్లు సునాయాసంగా గట్టెక్కుతుందని అధికారపక్షం నిర్ణయానికొచ్చింది. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి సమస్యలు లేవని ఎవరూ అనరు. ఎన్నడో 1954లో వచ్చిన తొలి వక్ఫ్ చట్టం అవసరాలకు అనుగుణంగా లేదన్న ఉద్దేశంతో 1995లో దాని స్థానంలో మరో చట్టం తీసుకొచ్చారు. 2013లో సవరణలు చేశారు. అయినా మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్నదని చాలామంది అభిప్రాయపడుతున్నారు. వక్ఫ్‌కు సంబంధించిన ఆస్తుల్లో దాదాపు సగంవరకూ వాటి యాజమాన్యం లేదా నిర్వహణకు సంబంధించి సమస్యలున్నాయి. అవినీతి ఉన్నదనీ, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనీ ఆరోపణలు రావటం కూడా వాస్తవం. పారదర్శకత పాటించటంలేదన్న విమర్శ కూడా ఉంది. వీటిని సరిదిద్దాలంటే ముస్లిం పండితులతో, నిపుణులతో, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వంటి సంస్థలతో మాట్లాడాలి. ఎలావుంటే బాగుంటుందన్న అంశంలో సూచనలూ, సలహాలూ తీసుకోవాలి. కానీ ఇవేమీ చేయకుండా బిల్లు తీసుకురావటంతో ముస్లిం వర్గాల్లో సంశయాలకు అవకాశం ఏర్పడింది. ముస్లింల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లు తీసుకొచ్చినట్టు ప్రభుత్వం చెప్పటం బాగానేవున్నా ఆచరణ అందుకు విరుద్ధంగా ఉంది. బుజ్జగింపు ధోరణితో, ఓటుబ్యాంకు రాజకీయాలపై దృష్టితోనే బిల్లును వ్యతిరేకిస్తున్నారని విపక్షాలపై ఆరోపణలు చేస్తున్న ప్రభుత్వం తాను చేసిందేమిటో ఆలోచించిందా? నిజంగా చిత్తశుద్ధి వుంటే బిల్లు రూపకల్పనకు ముందు ఆ వర్గాలతో చర్చించటానికి అభ్యంతరమేమిటి? ముస్లిమేతరులకు వక్ఫ్ బోర్డులు, కౌన్సిళ్లలో స్థానం ఎందుకు కల్పించారన్న విషయమై ప్రభుత్వం ఇచ్చిన సంజా యిషీ ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. మసీదుల నిర్వహణ లేదా మతపరమైన ఇతర అంశాలకు సంబంధించి వక్ఫ్ కౌన్సిళ్లు జోక్యం చేసుకోబోవని, కేవలం వక్ఫ్ ఆస్తుల వ్యవహారాలనే చూస్తాయని కేంద్రమంత్రులు అమిత్ షా, కిరణ్ రిజుజు చెబుతున్నారు. కానీ మౌలికంగా వక్ఫ్ ఆస్తి అంటే సంపన్న ముస్లింలు భక్తిభావనతో మతపరమైన అవసరాల కోసం, ఆ వర్గాల అభ్యున్నతి కోసం దానం చేసే ఆస్తి. అటువంటప్పుడు ఆ ఆస్తుల నిర్వహణలో అన్యులకు చోటీయటం అసమంజసం కాదా? ఇతర మతాలకు సంబంధించిన ధార్మిక ఆస్తుల నిర్వహణలో కూడా ముస్లింలకు అవకాశం ఇస్తారా? ఒకవేళ అలా ఇచ్చినా అందుకు ఆ మతస్తులు అంగీకరిస్తారా? ఇంతకాలం ముస్లిమేతరులు సైతం తమ ఆస్తిని కారుణ్య భావనతో వక్ఫ్‌కు ఇవ్వొచ్చన్న నిబంధన ఉండేది. కానీ తాజా సవరణ ప్రకారం అయిదేళ్లపాటు ఇస్లామ్‌ను ఆచరిస్తేనే అందుకు అర్హత వస్తుంది. అయితే ఇస్లామ్ ఆచరణే మిటో బిల్లు వివరించలేదు. 2013లో ఆ మరుసటి సంవత్సరం జరిగే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఆదరా బాదరాగా వక్ఫ్ చట్టానికి అప్పటి యూపీఏ ప్రభుత్వం సవరణలు తెచ్చిందని, అందువల్ల ఒక్క ఢిల్లీలోనే అనేక ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా మారాయని ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఆ సవరణలను నాటి బీజేపీ నేతలు ఎల్‌కే అద్వానీ, సుష్మాస్వరాజ్ సమర్థించారు. సవరణలు పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించటంలో తోడ్పడ్డారు. వక్ఫ్ బిల్లు తీసుకొచ్చిన ఉద్దేశంపై దేశవ్యాప్తంగావున్న 20 కోట్లమంది ముస్లింలలో ఎన్నో సంశయాలున్నాయి. బిల్లులోని నిబంధనలు ఆ సంశయాలను మరింత పెంచేవిగా ఉన్నాయి. వక్ఫ్ ఆస్తుల్ని ఆర్నెల్లలోపు డేటా బేస్‌లో నమోదు చేయనిపక్షంలో వాటికి సంబంధించిన వివాదాలపై న్యాయస్థానాల మెట్లెక్కటం అసాధ్యమని బిల్లు చెప్పటం సమంజసంగా అనిపించదు. వివాదంలో పడిన వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ ఉన్నతాధికారి నిర్ణయం అంతిమం కావటం కూడా సమస్యాత్మకం. ఏ ఉన్నతాధికారైనా ప్రభుత్వ ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయం తీసుకోవటం సాధ్యమేనా? ఇది అనుమానాలు రేకెత్తించే అవకాశం లేదా? మొత్తానికి తెలుగుదేశం వంటి పక్షాలు బిల్లుకు ఓటేసి, ఆపైన సవరణలు తీసుకొచ్చామంటూ లీకులిస్తూ, తమ సవరణలతో బిల్లు పకడ్బందీగా వచ్చింద నడం హాస్యాస్పదం. అందులోని డొల్లతనం ఏమిటో ఈ నిబంధనలే చెబుతున్నాయి. క్లిష్ట సమయాల్లో తటస్థత వహించటం ద్రోహంతో సమానం. తటస్థత మాట అటుంచి నిస్సంకోచంగా బిల్లును సమర్థించి టీడీపీ తన నైజాన్ని బయట పెట్టుకుంది. ఇందుకు మూల్యం చెల్లించక తప్పదు.

# ఏది సురక్షిత ప్రగతి బాట?




ఏ దేశమైనా తన ప్రజల ఆకాంక్షలు, అభిరుచులు, అభివృద్ధి ప్రణాళికలను బట్టి ఎటువంటి ఆర్థిక వ్యవస్థను అనుసరించాలన్నది ఎంపిక చేసుకుంటుంది. సామ్యవాద, పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థల్లో దేన్ని ఎంచుకున్నా... ఎంత శ్రద్ధగా, ఎంత నిజాయతీగా అమలు చేస్తారన్నదే కీలకం. ఏ దేశమైనా తన ప్రజల ఆకాంక్షలు, అభిరుచులు, అభివృద్ధి ప్రణాళికలను బట్టి ఎటువంటి ఆర్థిక వ్యవస్థను అనుసరించాలన్నది ఎంపిక చేసుకుంటుంది. సామ్యవాద, పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థల్లో దేన్ని ఎంచుకున్నా... ఎంత శ్రద్ధగా, ఎంత నిజాయతీగా అమలు చేస్తారన్నదే కీలకం. ఈ కోవలో ఇటీవల కొత్తగా 'పురోగమన పెట్టుబడిదారీ విధానం'పై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఒక దేశం అభివృద్ధి చెందడానికీ, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడానికీ ఏది సరైన ఆర్థిక వ్యవస్థనే చర్చ- అర్థశాస్త్ర ఆవిర్భావ కాలం నుంచీ కొనసాగుతున్నదే. ఆ క్రమంలో అనేక సిద్ధాంతాలు, భావజాలాలపై వాదోపవాదాలు జరిగాయి. చివరికి సామ్యవాద లేదా కమ్యూనిస్ట్, పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు తెరపైకి వచ్చాయి. వీటిలో తమకు ఏది సరిపోతుందన్నది ఏ దేశానికాదేశం ఎంపిక చేసుకోవాల్సిందే. మనిషి స్వతహాగా స్వేచ్ఛాజీవి. అతడి అవసరాలు, సౌకర్యాలు, విలాసాలకు అంతుండదు. వాటిని తీర్చే ప్రకృతి వనరులేమో పరిమితంగానే ఉన్నాయి. ఈ వనరులను సమర్థంగా ఉపయోగించడమెలాగో అర్థశాస్త్రం చెబితే... వీటిపై అజమాయిషీ, ఆధిపత్యం ఎవరికి ఉండాలనేది మాత్రం ఎంపిక చేసుకున్న ఆర్థిక వ్యవస్థ నిర్దేశిస్తుంది.

మారుతున్న ధోరణులు

చరిత్రను పరికిస్తే, గణతంత్ర రాజ్యంగా మొదలైన ఆర్థిక వ్యవస్థలు క్రమంగా పెట్టుబడిదారీ రూపాన్ని సంతరించుకోవడం... పలు శాఖలుగా విస్తరించి, మళ్లీ ఏకీకృతమై సామ్యవాద లేదా కమ్యూనిజంవైపు మళ్లడం కనిపిస్తుంది. 1922లో 15 దేశాలు కలిసి సోవియట్ యూనియన్‌గా ఏర్పడ్డాయి. అది 1991లో విచ్ఛిన్నమైపోయినా, భాగస్వామ్య దేశాలేవీ సామ్యవాద భావజాలాన్ని విడనాడలేదు. ఇండియా మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ, అందులో సామ్యవాదంపాళ్లే ఎక్కువ. రాజ్యాంగ పీఠికలోనే తనది సామ్యవాద సమాజమని సగర్వంగా ప్రకటించుకుంది భారత్. తదనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంది. ప్రధానంగా రైల్వేలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టడం, బహుళార్థక సాధక ప్రాజెక్టులు, ఉక్కు కర్మాగారాల నిర్మాణం చేపట్టడంతో పాటు బ్యాంకుల జాతీయీకరణ వంటి కార్యక్రమాలను అమలుచేసింది. అయితే, 1990 దశకంలో ఆర్థిక మాంద్యం తలెత్తడంతో ఇండియా సరళీకృత విధానాలవైపు మళ్లింది. దాంతో పెట్టుబడిదారీ ధోరణులు ప్రబలమయ్యాయి. సామ్యవాద భావజాలానికి ప్రాతిపదికగా చెప్పుకొనే సమాన అవకాశాలు, జీవన ప్రమాణాల పెంపు, అట్టడుగువర్గాల అభ్యున్నతి, ఆర్థిక వికేంద్రీకరణ వంటివి నామమాత్రమే అయ్యాయి.

బ్రిటన్ ఆర్థిక పతనం...

నిజానికి పెట్టుబడిదారీ వ్యవస్థకు 'లెసెజ్ ఫెయిర్' అనే భావన నాంది పలికింది. 'ప్రజలు ఏ పని చేయాలనుకుంటే, ఆ పని చేసుకునే స్వేచ్ఛ వారికి ఉండాలి. ఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వ జోక్యం ఉండకూడదు' అనేది దీనికి ప్రాతిపదిక. 18వ శతాబ్దంలో ఫ్రెంచ్ ఆర్థికవేత్తలు కొందరు ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఆడమ్ స్మిత్ 1776లో ప్రచురించిన 'ద వెల్త్ ఆఫ్ నేషన్స్' గ్రంథంతో ఇది మరింత బలపడింది. జాన్ స్టువర్ట్ మిల్ వంటి ఆర్థిక శాస్త్రవేత్తల రచనలూ తోడయ్యాయి. సరిగ్గా ఆ కాలంలోనే పారిశ్రామిక విప్లవం జోరందుకోవడంతో కాపిటలిస్ట్ భావన మరింతగా బలపడసాగింది. కానీ, ఆచరణలో ఇబ్బందులు, మాంద్యం వంటి పరిస్థితులు తలెత్తడంతో పూర్తి ఆర్థిక స్వేచ్ఛ(లెసెజ్ ఫెయిర్) నుంచి నయా ఉదారవాదం(నియోలిబరలిజం) వైపు మళ్లడం ఆరంభమైంది. దీని ఆధారంగా పలు రంగాలూ పరిశ్రమలపై ప్రభుత్వ నియంత్రణను ఎత్తేయడం, సడలించడం వంటి చర్యలు చేపట్టిన ఆర్థిక వ్యవస్థలు ఆ తరవాత అస్తవ్యస్తమయ్యాయి. బ్రిటన్ ఆర్థిక పతనమే అందుకు ఉదాహరణ. కొన్ని ఐరోపా దేశాల ఆర్థిక పరిస్థితి లాటిన్ అమెరికా దేశాల స్థాయికి పడిపోయిందంటే ఆశ్చర్యం కలగకమానదు!

ఆదర్శవంతమైన వ్యవస్థ కోసం...

ప్రపంచ బ్యాంక్ ముఖ్య ఆర్థికవేత్తగా పనిచేసి, 2001లో అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన జోసెఫ్ స్టిగ్లిజ్ ఇటీవల ఒక కొత్త భావనను ఆవిష్కరించారు. అదే పురోగమన పెట్టుబడిదారీ వ్యవస్థ(ప్రొగ్రెసివ్ కాపిటలిజమ్). స్టిగ్లిజ్ ఉద్దేశంలో పూర్తిస్థాయిలో అనుసరించే పెట్టుబడిదారీ విధానంగానీ, నయా ఉదారవాదంగానీ సమాజానికి మేలు చేయవు. సంస్థలు, వ్యవస్థలు, సమాజం మారుతూనే ఉంటాయి కాబట్టి, అందుకు అనుగుణంగా నూతన వ్యవస్థలను రూపొందించుకోవాలి. అప్పుడే, నిరంతరం నేర్చుకునే సమాజం(లెర్నింగ్ సొసైటీ) ఏర్పడుతుంది. దీన్ని పురోగమన పెట్టుబడిదారీ వ్యవస్థకు మొదటి మెట్టుగా భావించవచ్చు. ఇక ఆర్థిక వ్యవస్థను సాధ్యమైనంత వరకు వికేంద్రీకరించాలి. నేటి కాలంలో కేంద్రీకృత విధానాల ద్వారా వ్యవస్థలను నడపడం సాధ్యంకాదు. అదేవిధంగా, ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగాలైన విద్య, వైద్యం, సామాజిక భద్రత వంటి రంగాలను లాభాపేక్షతో నడపలేం. వీటితో పాటు పరిశోధనలు, శాస్త్ర సాంకేతిక అభివృద్ధిపై ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ దృష్టి సారించాలి. ఆర్థిక శక్తి ఏ కొద్దిమంది వ్యక్తులు, సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా చూడాలి. మరోవైపు, ఆర్థిక వ్యవస్థను మరింతగా సంస్కరణల బాట పట్టించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి. ఇందులో భాగంగా కార్మికుల హక్కులు, సంక్షేమానికి పెద్దపీట వేయాలి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ, వాటాదారుల ప్రయోజనాలు, జనజీవన స్థితిగతుల మెరుగుదల, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. పురోగమన ఆర్థిక వ్యవస్థలో పౌరసమాజ పాత్ర కీలకమవుతుంది. వ్యవస్థ గాడి తప్పుతున్నప్పుడు స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు వంటివి ప్రభుత్వాలను హెచ్చరించే బాధ్యత చేపట్టాలి. ఇప్పటికే మనం సుందర్‌లాల్ బహుగుణ చేపట్టిన చిప్కో ఉద్యమం, మేధాపాట్కర్ సారథ్యం వహించిన నర్మదా బచావో ఆందోళన్, అన్నాహజారే చేపట్టిన అవినీతికి వ్యతిరేక ఉద్యమం వంటివి చూశాం. పెట్టుబడిదారీ వ్యవస్థ కేవలం 'ధనస్వామ్యం'గానే మిగిలిపోకూడదు. అందులో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, సమాన హక్కులు ఉండేలా చూడాలి. అప్పుడే సమాజం సురక్షితమైన ప్రగతిబాటలో పయనిస్తుంది.

# ప్రమాదంలో భారత పెట్టుబడులు



దక్షిణ సూడాన్‌లో మరోసారి అంతర్యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇది భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామం. ఈ సంక్షోభం ఆ దేశ ఇంధన రంగంలో ఇండియా పెట్టుబడులకు ముప్పుగా పరిణమిస్తోంది. ఆఫ్రికా ఖండంలో మనదేశ ఆర్థిక, దౌత్య, భద్రతా సమీకరణాలకు గొడ్డలిపెట్టుగా మారనుంది. దక్షిణ సూడాన్‌లో మరోసారి అంతర్యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇది భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామం. ఈ సంక్షోభం ఆ దేశ ఇంధన రంగంలో ఇండియా పెట్టుబడులకు ముప్పుగా పరిణమిస్తోంది. ఆఫ్రికా ఖండంలో మనదేశ ఆర్థిక, దౌత్య, భద్రతా సమీకరణాలకు గొడ్డలిపెట్టుగా మారనుంది. దక్షిణ సూడాన్‌ను హింసాత్మక ఘటనలు, రాజకీయ సంక్షోభం అరాచక పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్నాయి. ఫలితంగా, భారత్ చమురు మార్కెట్‌లో ఒడుదొడుకులు ఎదుర్కోవాల్సి రావచ్చు. ఆఫ్రికా ఖండంలో మన దేశ వ్యూహాత్మక ప్రాధాన్యాల దృష్ట్యా శాంతిస్థాపన కార్యకలాపాల్లో భాగం పంచుకుని భారత సైనికుల ప్రాణాలను పణంగా పెట్టక తప్పని పరిస్థితి తలెత్తుతోంది. 2018లో కుదిరిన శాంతి ఒప్పందం కారణంగా లభించిన ప్రయోజనాలను తాజా సంఘర్షణ తుడిచి పెట్టేయనుందని దక్షిణ సూడాన్‌లో ఐక్యరాజ్య సమితి మిషన్ అధినేత నికొలాస్ హేసన్ అన్నారు. ఈ సంక్షోభం దక్షిణ సూడాన్‌నే కాకుండా మొత్తం ఆఫ్రికా ప్రాంతాన్ని అతలాకుతలం చేయనుంది.

నిత్య ఘర్షణలకు నిలయం

సూడాన్ నుంచి 2011లో విడిపోయిన దక్షిణ సూడాన్ ప్రపంచంలో అతిపిన్న వయసున్న దేశం. ఆవిర్భవించిన నాటి నుంచీ ఈ దేశం అస్థిరత, నిత్య సంఘర్షణలకు నెలవుగా మారింది. 2013లో దేశాధ్యక్షుడు సాల్వా కీయిర్ పట్ల విధేయత కలిగిన ప్రభుత్వ సైనిక బలగాలకూ, మాజీ ఉపాధ్యక్షుడు రియెక్ మచార్‌కు మద్దతు తెలుపుతున్న మిలీషియాలకూ మధ్య యుద్ధం మొదలైంది. దేశంలోని విభిన్న తెగల మధ్య యుద్ధంగా మారిన ఈ సంక్షోభం 2018లో ఇరువర్గాలకూ మధ్య శాంతి ఒప్పందం కుదిరేదాకా కొనసాగింది. ఇది కొంతవరకూ సుస్థిరతను పునరుద్ధరించినా, ఒప్పందం అమలులో లోపాలు, రాజకీయ విభేదాలు ఉద్రిక్తతల కుంపటిని రగులుతూనే ఉండేలా చేశాయి. కిందటి నెలలో ఎగువ నైల్ రాష్ట్రంలోని నాసిర్‌లో ఉన్న సైనిక పటాలంపై వైట్ ఆర్మీ అనే మిలీషియాకు చెందిన మిలిటెంట్లు దాడి చేయడం తాజా సంక్షోభానికి కారణమైంది. దీనికి ప్రతిగా ప్రభుత్వ బలగాలు వైమానిక దాడులు ప్రారంభించాయి. పౌరులపై విచక్షణా రహితంగా సాగిన దాడులు అసంఖ్యాక మరణాలకు, ఎంతోమంది గాయాల పాలవ్వడానికి కారణమయ్యాయి. తాజా సంక్షోభంతో ఇప్పటికే 63 వేల మంది నిరాశ్రయులయ్యారు. దేశంలో రాజకీయ ఉద్రిక్తతలూ పెరుగుతున్నాయి. ఆఫ్రికన్ యూనియన్, అంతర ప్రభుత్వ అభివృద్ధి ప్రాధికార సంస్థ, ఐరాస దక్షిణ సూడాన్ మిషన్‌లు శాంతిస్థాపనకుచేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దక్షిణ సూడాన్‌లో నెలకొన్న తాజా పరిణామాలపై భారత్ ఆందోళన చెందుతోంది. ఐరాస శాంతిస్థాపక బలగాలకు మనదేశం సైనికసాయం అందిస్తోంది. దక్షిణ సూడాన్‌లో సైనిక చర్యల్లో పాల్గొంటున్న ఐరాస మిషన్‌కు అత్యధికంగా బలగాలు అందిస్తున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. ఆఫ్రికాలో భారత్ విద్యుత్, ఆర్థిక రంగాల్లో విశేష కృషి చేస్తోంది. మనదేశానికి చెందిన ఓఎన్‌జీసీ విదేశ్ సంస్థ సూడాన్, దక్షిణ సూడాన్ దేశాల్లో పెట్రో రంగంలో 2003 నుంచి ఇంతవరకు దాదాపు 200 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టింది. భారతీయులు మెజారిటీ వాటా కలిగిన కొన్ని కంపెనీలు దక్షిణ సూడాన్‌లో ఉన్నాయి. ఈ సంస్థలు హొటల్, నిర్మాణ పరిశ్రమ, బోరుబావులు, ముద్రణ, రిటైయిల్ వ్యాపారం, చమురు సంబంధ రంగాల్లో సేవలు అందిస్తున్నాయి. దక్షిణ సూడాన్ నుంచి ఇండియా చమురు, కలప దిగుమతి చేసుకుంటోందని విదేశాంగ శాఖ వెల్లడించింది.

వ్యూహమే కీలకం

భారత్ దక్షిణ సూడాన్‌కు వినిమయ, గృహావసర వస్తువులు, ఆహార పదార్థాలు, ఔషధాలు, ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు వంటివి ఎగుమతి చేస్తోంది. ఈ వాణిజ్యం ప్రత్యక్షంగా కాకుండా ఉగాండా, కెన్యా, యూఏఈ వంటి దేశాల మధ్యవర్తిత్వంతో సాగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్, దక్షిణ సూడాన్‌ల మధ్య 41.84 మిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. ప్రస్తుత సంక్షోభంలో ఓఎన్‌జీసీ విదేశ్ సంస్థ ఆ దేశంలో పెట్టిన పెట్టుబడులకు ముప్పు తలెత్తింది. దక్షిణ సూడాన్ మరోసారి అంతర్యుద్ధానికి అతి చేరువలో ఉంది. ఇది ఆ దేశానికే కాకుండా, తూర్పు ఆఫ్రికా ప్రాంతం మొత్తానికీ అంతగా శ్రేయస్కరం కాదు. దక్షిణ సూడాన్ చుట్టూ భూమే ఉండటంతో చమురు రవాణా చేయాలంటే పైప్‌లైన్‌ల ద్వారా సూడాన్ రేవులకు చేర్చాల్సిందే. ఇది అత్యంత సమస్యాత్మకంగా పరిణమించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యవహారాన్ని చక్కదిద్దడంలో భారత్ ఎలాంటి వ్యూహాన్ని అనుసరించబోతోందో చూడాలి.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL




## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
# పేదల పెన్నిధి బాపు జ్యోతిరావు పూలే.




కర్నూలు : విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే కి జన్మదిన నివాళులు అర్పించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి బాపు జ్యోతిరావు పూలే ని స్మరించుకోవడం బీసీల కోసం వారు చేసిన కృషి మనందరికీ స్ఫూర్తిదాయకమని వారి బాటలో నేటి హిందూ యువత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అమరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే పూలే జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించామని పూలే ఆశయాలైన స్త్రీలను విద్యావంతులను చేయడం,అందరికీ సమానంగా విద్య అందించాలన్న వారి ఆశయాలకు హిందూ సమాజం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత విశేష సంపర్క ప్రముఖ తూముకుంట ప్రతాపరెడ్డి ప్రాంత ప్రచార ప్రసార ప్రముఖ మాళిగి భాను ప్రకాష్ కార్యదర్శి ఈపూరి నాగరాజు ఉపాధ్యక్షులు గోవిందరాజులు సామాజిక సమరసత ప్రముఖ్ జంపాల నవీన్ జిల్లా విశేష సంపర్క విభాగ్ ప్రముఖ్ నీలి నరసింహ ప్రఖండ కార్యదర్శి, బజరంగ్దళ్ కార్యకర్తలు ఏపీ ఎస్పీ డీఎస్పీ మహబూబ్ బాషా హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే సేవలు భారతదేశానికి మార్గదర్శం.



నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతినీ ఎంపీ డా,,బైరెడ్డి శబరి ఆదేశాల కనుగుణంగా, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి , కౌన్సిలర్స్ సత్యనారాయణ, చంద్ బాషా, లాలూ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశాన్ని చూపించినటువంటి మహాత్ముడు మహాత్మా జ్యోతిబాపూలే ని, అయన సేవలు భారతదేశానికి మార్గదర్శంగా నిలిచాయని, బడుగు బలహీన వర్గాలకు, అంటరాని వారికి విద్యను చేరువ చేర్చి, ఎన్నో అవమానాలు ఎదుర్కొని, విద్యాదానం చేసినటువంటి మొదటి గురువులు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే గారు అని, వారిని బీసీ నాయకులుగా మాట్లాడడం సరికాదని, వారు భరతమాత ముద్దుబిడ్డలని భారతజాతి మహాత్ములని, భారతీయులకు, అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించి అండగా నిలిచారని కొనియాడారు. వారి ఆశయాలను నేటికీ మన ప్రభుత్వాలు ఆచరిస్తూన్నాయని, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వెన్నెముక బడుగు బలహీన వర్గాలు అని వారికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించినటువంటి ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని, ఇది కేవలం మహాత్మా జ్యోతిబాపూలే చూపించినటువంటి మార్గమని అదే మార్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యా ఐటీ శాఖ మత్తులు నారా లోకేష్ బాబు అనుసరిస్తూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని, ఇప్పటివరకు గత ప్రభుత్వాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి వాటిని నాశనం చేశాయని, వాటికి ఊపిరి పోస్తూ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను మనమందరం కూడా ముందుకు తీసుకు వెళ్ళవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని, బడుగు బలహీన వర్గాల ఐక్యత కోసం కృషి చేయాలని, దేశంలో ఉన్నటువంటి జనాభాలో అధికంగా 85% శాతం బడుగు బలహీన వర్గాలేనని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలుకు మరియు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేందుకు మనమందరం కృషి చేయవలసిన అవసరం ఉందని, ఆ మహాత్మునికి అవే మనం అర్పించే ఘన నివాళు లు అని అన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు అబ్దుల్ సలాం, శంకర్ గౌడ్, సికారి గోల, షేక్ జమీల్, తెలుగు యువత నాయకులు నాగన్న, జలాల్, సింహాద్రి, జాన్, విద్యార్థి నాయకులు, నాగరాజు, జగదీష్, కుమార్ లు టీడీపీ నాయకులు పూలమాల వేసి ఘన నివాళు

# నూతన వక్ఫ్ చట్టం రద్దు చేయాల్సిందే..!
## కర్నూలు లో ముస్లింల నిరసన ప్రదర్శన

కర్నూలు : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కర్నూలు ఆటోనగర్లో ముస్లింలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి, మానవహారం నిర్వహించారు. దేశ ముస్లింలలో




అభద్రతా భావాన్ని గురిచేస్తున్న వక్ఫ్ చట్ట సవరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకొని, రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం ప్రార్థనల అనంతరం కర్నూలు ఆటో నగర్ లోని మస్జిద్ ఏ ఆయేషా దేశాయి నుండి సంతోష్ నగర్ జాతీయ రహదారి వరకు భారీగా మానవహారం నిర్వహించిన ముస్లిం సోదరులు కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన నల్ల చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. వక్ఫ్ పాలకమండలిలో ముస్లిమేతరులు సభ్యులుగా ఉండాలన్న నిబంధన ముస్లిం మతాచారాల్లో జోక్యం చేసుకోవడమేనని అభ్యంతరం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులపై జిల్లా కలెక్టర్లకు అధికారం ఇవ్వడం వల్ల వక్ఫ్ ఆ స్తులు అధికారం లో ఉన్న వారికి కట్టపెట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా ముస్లింల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఆటోనగర్ ప్రెసిడెంట్ ఎస్ .ఎన్ . ఖాద్రి సాహెబ్, మౌలానా ఉమర్ నాజీమ్ తో పాటు కేకే మున్నా ,ఖాదర్, అమీర్ మావియా తో పాటు ఆటోనగర్ కార్మికులందరూ పాల్గొన్నారు.

# బీసీల జనాభా లెక్కలు తేల్చే వరకు బి ఎస్ పి ఉద్యమం ఆగదు



కర్నూలు : ౦ : బీసీలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చాలి విద్యా ఉద్యోగం రాజకీయాల్లో 52 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాల్సిందే అని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మ పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీ నేతలు ఘనంగా పూజ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. రాష్ట్రంలో బీసీ జన కుల గణన వెంటనే చేపట్టి విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జైరాజ్ అధ్యక్షతన బీసీ సమరభేరి కార్యక్రమాన్ని



నిర్వహించారు. ముందుగా మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పరమ పూజ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి బి.ఎస్.పి వ్యవస్థాపకులు శ్రీకాంత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జనసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అని యాదవ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు బీసీ సమన్వయ కమిటీ జిల్లా నాయకులు బోయ జయరాముడు మద్దయ్యలు తోపాటు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు నియోజవర్గ కమిటీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బిసి సంఘ రాష్ట్ర నాయకులు శేషఫణి యాదవ్, చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా నాయకులు జయరాముడు బిఎస్పి జిల్లా అధ్యక్షుడు జైరాజ్ బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, బీఎస్పీ కర్నూల్ సిటీ కన్వీనర్ రాజ్ కుమార్, బీఎస్పీ మాజీ రాష్ట్ర కార్యదర్శి వనుములయ్య జిల్లా మాజీ అధ్యక్షులు శాంత కుమార్ జిల్లా మాజీ కార్యదర్శి ఏసీ దేవదానం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నాగేష్ బిఎస్పి ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి రామలింగ బీఎస్పీ ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి ఫయాజ్ బీఎస్పీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి బంగారప్ప, ఎమ్మిగనూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటపతి బీఎస్పీ ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ అధ్యక్షులు జయరాజు గోనెగండ్ల మండలం ఇంచార్జ్ లక్ష్మన్న పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జ్ బోయ జయరాముడు కోడుమూరు నియోజకవర్గం అధ్యక్షులు గిరి రవి, రాజు బజారి వెంకటేష్ బీసీ సంఘం నాయకులు మద్దయ్య, కర్నూలు సిటీ అధ్యక్షుడు సాదిక్ ఆలీ, బిఎస్పి జిల్లా కోశాధికారి సలీం భాష తదితరులు మాట్లాడుతూ భారతదేశ తొలి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలు నెరవేరాలంటే రాష్ట్రంలో బీసీల జన కుల గణన చేపట్టి 52 శాతం రిజర్వేషన్లను విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో కల్పించిన నాడే సాధ్యమన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల లో భాగంగా బీసీలకు కనీసం 42 శాతం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత బీసీల ఊసే ఎత్తకుండా మనువాద ఆ జెండాను రాష్ట్రంలో అమలుపరుస్తున్నాడని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బీసీలను అనగ దొక్కడమే ప్రధాన అజెండాగా బీసీ కుల జనగణన చేపట్టకుండా అవరోధాలు సృష్టిస్తుందని విమర్శించారు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం పార్లమెంటు ముందు సుదీర్ఘ పోరాటం చేసిన ఫలితంగా 1993లో పార్లమెంటు ముందు మాక్ పార్లమెంట్ నిర్వహించి మండల కమిషన్ అమలు చేస్తారా కుర్చీ దిగి వెళ్లిపోతారా అంటూ నినదించడంతో అప్పట్లో కేంద్రప్రభుత్వం కాన్సిరాం పోరాటాలకు దిగివచ్చి ఎంపిటిసి జడ్పిటిసి మున్సిపాలిటీ సర్పంచ్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం 27% బీసీలకు రిజర్వేషన్లను కల్పించడం జరిగిందన్నారు.బీసీల యొక్క హక్కులను అంబేద్కర్ మహానుభావుడు కోరుకున్న విధంగా విద్య,ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తానని మాన్యశ్రీ కాన్సిరాం బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.కావున బిసి మేధావులు బీసీ జనాల ఉద్ధరణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న బహుజన సమాజ్ పార్టీని గుర్తించి పార్టీ బలోపేతం లో భాగస్వాములై రాజ్యాధికారంలో బీసీల సంఖ్య ఎంతో అంతే శాతం వాటాను పొందే విధంగా బాటలు వేసుకోవాలని

## బిమహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

శ్రీశైలం : : శ్రీశైలం మండలం.లో స్థానిక భగత్ సింగ్ కాలనీ నందు. మహాత్మ జ్యోతిరావు పూలే 175 జయంతి సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా టి యు సి యు ఆధ్వర్యంలోఆయన చిత్రపటానికి పూలమాల లేసి వివాహన అర్పించడం జరిగింది అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పొంద ఉమ్మడి




జిల్లా నాయకుడు వై ఆశీర్వాదం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం. వారికి చదువు ఉండాలని. చదువుతోపాటు జ్ఞానాన్ని పెంపొందించిన సామాజిక సమానత్వం.. మహిళా అభ్యున్నతి.. ప్రతి ఒక్కరి చదువు.. వంటి మహత్తర సంస్కరణలకు 175 ఏళ్ల కిందటే బీజం వేసి.. తన జీవితం మొత్తం పోరాడిన మార్గదర్శి.. దిక్సూచి.. ఆదర్శనీయులు.. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారికి నా నివాళులు..! “ఆ మహాత్ములు పూలే దంపతులకు భారతరత్న అవార్డు” అందించాలని మరోసారి కేంద్రాన్ని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో టి యు సి యు స్థానిక నాయకులు వై శ్రీను పి మల్లికార్జున ఎస్.కె. షేక్షావలి. మల్లమ్మ. మాబు బాషాతదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాల కోసం జీవితం
# అర్పించిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే.




:కర్నూలు : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.తిక్కా రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే 198 సంవత్సరం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమమునకు కూడా చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్ ముఖ్యులుగా పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే ఆయన త్యాగాలను సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ పోరాటంగా ఎదిగిన పూలె జీవితం అందరికీ ఆదర్శనీయం సామాజిక కార్యకర్తగా వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలె భావితరాలకు సైతం మార్గదర్శకుడు, సమాజంలో వివక్షకు తావు లేకుండా సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలె వెనుకబడిన వర్గాలు దళిత జనోద్ధరణకు ఎంచుకున్న బాట అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది మహాత్మ జ్యోతిరావు పూలె స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే నాగార్జున యూనివర్సిటీ నందు మహాత్మ జ్యోతిరావు పూలె లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగింది, రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వం మహిళల సాధికారతకు సరికొత్త పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నాం పూలే జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు అధికారికంగా జరగవలెనని తెలియజేసినందుకు రాష్ట్ర బీసీలు అందరూ ధన్యవాదములు తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మాధవస్వామి బెస్త సుభాష్ చంద్రబోస్ విజయలక్ష్మి నరసింహనాయుడు డివిచంద్ర తడకనపల్లె ఈశ్వరయ్య నంద్యాల నాగేంద్ర ధరూర్ జేమ్స్ బెత్తం కృష్ణుడు శేషారెడ్డి బజారన్న లాయర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సాంస్కృతి కి,విభాగం జిల్లా అధ్యక్షుడు, పిహనుమంతరావు చౌదరి, బాలేశ్వర్ రెడ్డి శివశంకర్ కటారి శీను వెంకటేశులు మొదలగు వారు పాల్గొన్నారు

## ఆధునిక భారతదేశపు సామాజిక విప్లవ పితామహుడు,
## మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతివేడుకలు.



పీలేరు :బహుజన బిల్డింగ్ వర్కర్ అసోసియేషన్ బలరాం, మాలమహానాడు తుమ్మల ధరణి కుమార్, బాస్ పూలకుంట శ్రీనివాసులు, తహసిల్దార్ కార్యాలయం ఏ ఎస్ ఓ రామ్మోహన్, సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి సామాజిక విప్లవ పితామహుడు అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావుపూలే అని ఆయన సేవలు కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామ కళ్యాణం కమనీయం రమణీయం.



పీలేరు : భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయం రమణీయం అంటూ శ్రీరామనవమి పురస్కరించుకొని చిత్తూరు జిల్లా సదుం మండలం బూరగమంద గ్రామం మొరవమీదపల్లెలో సీతారామాలయాన్ని ప్రత్యేకమైన పుష్పాలతో సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో





మామిడి నేరేడు ఆకులతో అరటి కొమ్మలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ధర్మకర్త కృష్ణమ్మ నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పూజారులుచే స్వామివార్లకు అభిషేకాలు అర్చనలు అలంకరణచేసి భక్తులకుదర్శనభాగ్యం. అనంతరం అన్న ప్రసాద వితరణ సాయంత్రంసలవ పందిళ్లముత్యాల తలంబ్రాలువేదమంత్రాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో అధికసంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో జరిపించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు డప్పు వాయిద్యాలు పిల్లనుగ్రోలు మధ్య స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు. గ్రామమంతా శ్రీరామ నామస్మరణతో మారు మ్రోగింది. అధిక సంఖ్యలో శ్రీరామ సేవకులు పాల్గొని శ్రీరామనవమి విజయవంతం చేశారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే




కర్నూలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలేని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆయన సేవలను కొనియాడారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిలాని భాష మాట్లాడుతు జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె గారు వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని కనుక సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో, ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని జిలాని భాష గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, సయ్యద్ ఖాద్రి భాష ఈ లాజరస్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఎ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హై ,యం శివానందు, బి సుబ్రహ్మణ్యం డబ్ల్యూ సత్యరాజు రాజేంద్రప్రసాద్ అబి నాయుడు, ఆనందం ఆశీర్వాదం రంగస్వామి మొదలగు వారు పాల్గొన్నారు

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం
# అవార్డు అందుకున్న బూదూరు శ్రీనివాస్




:కర్నూలు : జిల్లా ఆదోని పట్టణానికి చెందిన బూదూరు శ్రీనివాస్ శుక్రవారం చిత్తూరు నగరంలో విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చిత్తూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మరియు ఉగాది పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేసిన సామాజిక సేవాకర్తలను గుర్తించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరానికి చెందిన సోమల రాజు ఫౌండేషన్ అధినేత శివరాజు పిహెచ్డి వారు ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్ర, కేరళ వివిధ రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అలాగే ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శిగా ( కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా) జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలను తిరుగుతూ ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గత ఏడు సంవత్సరాలుగా పర్యటించడం జరిగినందువల్ల ఈ యొక్క అత్యుత్తమ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుతో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శి బూదురు శ్రీనివాసులు తెలిపారు.

## ఘనంగా శివబాష్యం గౌడ్ వర్ధంతి వేడుకలు .



ఆత్మకూరు : ఆత్మకూరు మండలం కొట్టాల చెర్వు నల్లమలలో వర దరాజులు ప్రాజెక్టు నిర్మాత శివబాష్యామ్ గౌడ్ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు కొన్ని వేల పొలాలకు నీరు అందేలా అహర్నిశలు కృషి చేసి అలుపెరుగని పోరాట వీరుడని కుటుంబ సభ్యులు తెలిపారు అధికారులతో పాలకులతో పోరాటం చేసి అయన కృషి వల్లే వరదరాజులు ప్రాజెక్టునిర్మింపబడినది అయన కొడుకులుగా పుట్టి అయన వర్ధంతిని ప్రతి సంవత్సరం చేయడం అదృష్టం అని తెలిపారు అయన వర్ధంతి సందర్భంగా చుట్టు ప్రక్క గ్రామాలు వారు పాల్గొన్నారు కుమారులు కోడళ్ళు మనవళ్ల బంధువులు పాల్గొన్నారు

## మహిళలకు ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిబాపూలే



కర్నూలు : మహిళలకు ఆదర్శనీయులు జ్యోతిబా పూలే అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. నంద్యాల జిల్లా డోన్ మండలం డోన్ పట్టణం నందలి మహాత్మ జ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికల) నందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ,డోన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే గారి198 వ జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు విగ్రహాల దాత, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ వసుంధర దేవి యస్సీ యస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మిడి లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళల విద్య కొరకు పాటుపడిన మహోన్నతమైన మహనీయులు జ్యోతిబా పూలే అని ఆమె అన్నారు. తన భార్య అయిన సావిత్రిబాయిపూలే కు చదువు నేర్పించి ఆమెను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆమె ద్వారా మహిళలకు విద్యనందించి మహిళలను గౌరవించిన జ్యోతిరావుపూలే మహిళలకు ఆరాధ్యదైవం అని ఆమె తెలిపారు. మహిళలు, క్రింది కులాల వారు చదువుకుని విజ్ఞానవంతులు అయితేనే సామాజిక చైతన్యం కలుగుతుందని, సామాజిక చైతన్యం వచ్చినపుడే బహుజనులు అభివృద్ధి వైపు అడుగులు వేయగలరని పూలే ఆశించారని ఆమె అన్నారు. బహుజన కులాల అభివృద్ధి కోసం జీవితాన్ని అర్పించిన మహాత్మా జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28 వ తేదీన కన్నుమూశారు. ఆ మహనీయుల ఆలోచనలతో, వారి ఆశయాల కోసం బహుజనులు అందరూ ఏకమై కృషి చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, గుత్తి మండల అధ్యక్షురాలు సుంకమ్మ, షేకున్ బి, లక్మేశ్వరి, ఖాసింబీ దస్తగిరమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ కళాశాల ఓపెన్ ఇంటర్

# విద్యార్థులు డబ్బులు ఇస్తేనే పాస్

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ, ఏఐఎస్ఎఫ్ టౌన్ కోశాధికారి శేఖర్




ఆదోని : స్థానిక ఆదోనీలో గర్ల్స్ కళాశాల నందు ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఎగ్జామ్ జరుగుతుండగా కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు దగ్గర నుండి 100 రూపాయలు ఇస్తేనే ప్రాక్టికల్స్ పాస్ చేపిస్తాం లేకపోతే లేదు అనే విధంగా విద్యార్థుల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.విద్యార్థులు డబ్బులు తేలేదని చెప్పినా కూడా వినిపించుకోకుండా కచ్చితంగా డబ్బులు ఇస్తేనే ఎగ్జామ్స్ రాపిస్తాం ఒకవేళ లేకపోతే మీ పేరెంట్స్ ద్వారా ఫోన్పే (ఆన్లైన్ పేమెంట్)ద్వారా చేయమని చెప్పడం చాలా బాధాకరమైన విషయం.ఈ విషయంపై పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు కళాశాల దగ్గరకు వెళ్లి ప్రశ్నించగా విద్యార్థులు దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులు కళాశాల మెయింటెన్స్, వర్కర్స్ కోసం మధ్యాహ్నం భోజనాల కోసం వసూలు చేశామని చెప్పడం సమంజసం కాదని విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు.తక్షణమే ఈ సంఘటనపై స్థానిక విద్యాధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులు అమౌంట్ను తిరిగి విద్యార్థులకు చేరే విధంగా కృషి చేయాలని పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలుగా కోరుతున్నాం. విద్యార్థులు అమౌంట్ తిరిగి ఇవ్వలేని సందర్భంలో ఆందోళన ధర్నా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డివిజన్ నాయకులు రసూల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్ పాల్గొన్నారు.

## 1600 లీటర్ల నాటు సారా బెల్లం పూటను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినఎక్సైజ్ పోలీసులు









రాజశ్రీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు రాజశ్రీ. ఏ ఎస్ ఎస్ టి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారి ఆధ్వర్యం లో డి టి ఎఫ్ సీఐ లక్ష్మణ్ దాస్ ఎస్సై డి.టి ఎఫ్ . రమేశ్, ఆత్మకూర్ ఎస్సై జగదీష్ మరియు వారి వారి సిబ్బంది తో కలసి సిద్దాపూరమునకు పడమర దిశన గల 2 కిలోమీటర్ల అటవీ ప్రాతం నందు నాటు సారాకి పనికివచ్చు 1600 లీటర్లబెల్లం ఊటను ధ్వంసం చేసి దేరంగుల మల్లికార్జున, సిద్దాపురం గ్రామము మరియు పీటల రవి కుమార్, సిద్దాపురం గ్రామము వ్యక్తులపై కేసు నమోదు చేయదమైనది. తదుపరి ఎవరైనా నాటసారాయి తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కరక కోరడమైనది సమాచారం కొరకు టోల్ ఫ్రీ నో. 14405, ఫోన్. 9440902585, 9177299067, 8328307774 ఇట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆత్మకూర్.

## ఆత్మకూరు మండలంలోనికౌలు

# రైతులకు కౌలు కార్డు ఇవ్వాలి.



ఆత్మకూరు ఏప్రిల్ 11. ఆత్మకూరు మండలంలోని కౌలు రైతులు తమ గ్రామాలలో రైతు సేవ కేంద్రాలు లేదా గ్రామ రెవెన్యూ అధికారులు వద్దకు ఆధార్ కార్డు మరియు భూ సంబంధిత రికార్డును తీసుకొని వెళ్లి కౌలు కార్డులను పొందవలసిందిగా మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఏవో కార్యాలయంలో వారు మాట్లాడుతూ..మండలంలో సుమారు 900 మందికి పైగా కౌలు రైతులు ఉన్నారని, భూయజమానులు కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వడంలో సహకరించాలని కోరారు. కౌలు కార్డు యొక్క కాల పరిమితి 11 నెలలు వరకు ఉంటుందని మరియు ఈ కార్డుల వలన కౌలు రైతులకు ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, పంట రుణాలు , పంట నష్ట పరిహారం మరియు పంటల భీమా మొదలైనవి పొందవచ్చునని తెలిపారు .కావున కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో తెలిపారు.

# పంచాయితీ కార్యదర్శులు సర్వేలు పూర్తి చేయండి..!!

### గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడండి..!!

### బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులు సైతం సర్వేపై దృష్టి పెట్టండి..!!

### కే వి బి పురం మండల ఎంపీడీవో రాధా రాణి





కే వి బి పురం ఉమ్మడి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సర్వే పై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలని కెవిబిపురం మండల ఎంపీడీవో రాధా రాణి ఆదేశించారు. శుక్రవారం కే వి బి పురం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఛాంబర్ లో పంచాయతీ కార్యదర్శులతో (25 మందితో) ఎంపీడీవో రాధా రాణి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అమలవుతున్న సర్వేలు ఎంతవరకు చేశారో ప్రతి కార్యదర్శి వద్ద వివరాలు రాబట్టారు. 10 రకాల సర్వేలు ప్రభుత్వ ఆదేశానుసారం జరుగుతున్న నేపథ్యంలో 19 సచివాలయాల పరిధికి సంబంధించి ఇంచుమించు 150 గ్రామాలకు పైనే సర్వే చేయవలసి ఉన్న నేపథ్యంలో 10 రకాల సర్వేలను ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా వివరాలు రాబట్టి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. బదిలీ ప్రక్రియలో భాగంగా ఐదు మంది పంచాయితీ కార్యదర్శులు విధులకు హాజరయ్యారు. సి. నాగమణి (వేమలపూడి), బి. జగదీష్ (కోవనూరు), టీ. సుందర్ పవన్ కుమార్ (కలతూరు), ఎస్ ఎం. జ్యోతి కుమార్ (సదాశివపురం), ఎం. వెంకట సుబ్బారెడ్డి (బ్రాహ్మణపల్లి) కి బదిలీపై రావడంతో సమావేశంలో కొత్తగా వచ్చిన పంచాయితీ కార్యదర్శులను మిగిలిన కార్యదర్శులకు ఈ ఓ పి ఆర్ డి వల్లి పరిచయం చేశారు. 25 మంది పంచాయితీ కార్యదర్శులు కేవీబీపురం మండలంలో విధుల్లో ఉండగా 13 మంది పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 4 కాగా, 12 మంది పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 5 గా విధుల్లో ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధా రాణి సమావేశంలో మాట్లాడుతూ 25 మంది పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో 39 పంచాయతీలకు సంబంధించి 19 సచివాలయ పరిధిలో ఇంచుమించు 150 గ్రామాల్లో ప్రభుత్వ సర్వేలను పూర్తి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆదేశించారు. సకాలంలో సర్వే పూర్తి చేయకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏ గ్రామంలో కూడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. విధుల్లో బాధ్యత లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడు సత్యమ్మతల్లి ఆలయంలో పౌర్ణమి వేడుకలు.



పీలేరు : వాల్మీకిపురంమండలం గండబోయినపల్లి గ్రామ పంచాయతీకోటలో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మతల్లిఆలయంలో శనివారం పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాల అలంకరణ దర్శన భాగ్యంప్రసాద వితరణ. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేకంగా అలంకరించినపుష్పపల్లకి పై అమ్మవారినికోటచుట్టూ ప్రదక్షిణాలుఊరేగింపు కాకడ హారతిఅన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆలయకమిటీఅధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి కార్యదర్శి సద్దులచక్రపాణి, కోశాధికారిప్రభాకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఏప్రిల్ 21 న ఏపీ మోడల్ స్కూల్

# ఆరవ తరగతి అడ్మిషన్ పరీక్షలు..!!

### ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి వెల్లడి



కే వి బి పురం 2025 ఏప్రిల్ 21వ తేదీ సోమవారం ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి అడ్మిషన్ పరీక్షలు జరుగుతుందని ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యాసంవత్సరానికి సంబంధించి ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతిలో విద్యార్థులు చేర్చుకొనుటకై ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం జరగవలసిన ప్రవేశ పరీక్ష ఈస్టర్ పండుగ పర్వదినం సందర్భంగా 21వ తేదీకి ప్రభుత్వం పరీక్షలు మార్చడం జరిగిందని ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న విద్యార్థులందరూ గుర్తించాలని తెలిపారు. 21వ తేదీ కే వి బి పురం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో (ఆదర్శ పాఠశాల) ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు

## శ్రీసిటీలో పరిశ్రమల విద్యుత్ వినియోగదారుల సదస్సు

### - సదస్సులో పాల్గొన్న ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ



శ్రీసిటీ, : ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సురేంద్ర నాయుడు శుక్రవారం శ్రీసిటీలో నిర్వహించిన పరిశ్రమల విద్యుత్ వినియోగదారుల సదస్సులో పాల్గొన్నారు. విద్యుత్ వినియోగం, సరఫరా, ఇతర విద్యుత్ సమస్యలపై పరిశ్రమల ప్రతినిధులతో ఆయన చర్చించారు. పరిశ్రమ వర్గాల పలు సందేహాలను నివృత్తి చేశారు. అలాగే విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి, మెరుగైన సరఫరా అందించడంపై ట్రాన్స్కో పుత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు స్థానిక ఏడీలు, ఏఈలకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఘన నివాళులు అర్పించిన టీడీపీ నేతలు మునస్వామి యాదవ్ సర్పంచ్ దొరబాబు నాయుడు



కెవిబిపురం : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో కె.వి.బి పురం మండల టీడీపీ సీనియర్ నేతలు రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబు నాయుడు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అట్టడుగు వర్గాల విద్యా వికాసానికి కృషి సల్పిన సామాజిక అసమానతలు తొలగించిన క్రాంతిరేఖ దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని వారు అన్నారు

# మోటార్ బైక్ ను అతివేగంతో ఢీ కొన్న కారు

### ప్రాణాపాయ స్థితిలో విషమంగా శ్రీ సిటీ కార్మికుడు కుమార్



: వరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు గ్రామానికి చెందిన కుమార్ 21 శ్రీసిటీ పరిశ్రమలో ఓ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు .అదే క్రమం లో గురువారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు మోటారు బైక్ పై వెలుతుండగా మార్గమధ్యలో హోంబర్ కంపనీ సమీపంలో బైక్ కి ఎదురుగా శ్రీసిటీకి చెందిన ఓ పరిశ్రమ ప్రొడక్షన్ మేనేజర్ కారులో అతివేగంగా రోడ్డు మీద ఎదురు రావడంతో అదుపు తప్పి కుమార్ మోటారు బైక్ ను కారు ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో కుమార్ తలకు తీవ్రమైన గాయాలు అవ్వడంతో అతనిని108 సహాయంతో వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు, కుమార్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం చెన్నై లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి కి తరలించారు. గాయపడిన కుమార్ కోమాలో ఉన్నట్లుగా డాక్టర్లు ధృవీకరించారు. తన తల్లిదండ్రులకు అల్లరి ముద్దుగా పెంచుకున్న ఒకే కుమారుడు కుమార్ చాలా పేద కుటుంబం అతని మీద కుటుంబ సభ్యులు ఆధారపడి జీవిస్తున్నారు, కుటుంబానికి ప్రభుత్వం తరపున శ్రీ సిటీ యాజమాన్యం తరపున సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు తోటి స్నేహితులు పరిశ్రమ కార్మికులు కోరుతున్నారు.

## కే వి బి పురం లో ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



కెవిబిపురం 11-04-2025 వ తేదీ ఉదయం యాదవ సేవ సంఘం శ్రీకాళహస్తి చెందిన వారు కేవీబీ పురం వినోద్ నెట్ సెంటర్ నందు జ్యోతిబా పూలే జన్మదిన వేడుకలు ఉదయం 7 గంటలకి నిర్వహించారు , కేవీబీ పురం లోని యువకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలకు 'భారతరత్న' ఇవ్వాలని అన్ని పార్టీల అంగీకారంతో ఏకగ్రీవ తీర్మానం చేయాలనీ, అసలు ప్రపంచంలోనే రెండు శరీరాలు ఒకే మనస్సుతో జీవితాంతమూ మానవ మార్పునకు కృషి చేసిన జంట మరోటి లేదు. అది ఒక్క పూలే జంట మాత్రమే. కేంద్రం వారికి భారతరత్న ఇచ్చి వారిపట్ల తమ గౌరవాన్ని చాటుకోవాలి తెలిపారు.అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు నాలి బాబు యాదవ్ జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి వారి జయంతి సందర్భంగా మంచిచేసిన వారిని ప్రజలు ఎప్పుడు గుర్తు పెట్టుకోవాలని, వారి చూపిన బాటలో నడవాలని కొనియాడారు, అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో యువకులు ప్రసాద్ రెడ్డి హరి,చక్రపాణి,పెద్దలు సదాశివయ్య,జయరామ రెడ్డి ,అంకయ్య ,ఉపాధ్యాయుడు అక్కుపల్లి లక్ష్మి పతి పాల్గొన్నారు.

## రాయిపేడు లో ఉపాధి కూలీల

# నిధుల గోల్మాల్ పై ఫిర్యాదుతో విచారణ



: కెవిబిపురం కే వి బి పురం మండ లంలోని రాయిపేడు లో ఉపాధి కూలీల నిధులు గోల్మాల్ జరిగినట్లు జిల్లా కేంద్రానికి ఫిర్యాదు అందిన నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రాయిపేడు లో ఉపాధి కూలీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఎంపీడీవో రాధా రాణి ఉపాధి ఏపీ డి సరిత ఏపీవో భాస్కరయ్య తదితరులు ఈ విచారణలో చేపట్టారు స్థానిక సర్పంచి బాలాజీ మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం తదితరులు ఈ విచారణలో పాల్గొన్నారు. ఉపాధి కూలీలు తెలిపిన సమాచారాన్ని అధికారులు రికార్డ్ చేశారు.

## ఫోర్త్ సిటీకి మెట్రో అనుమతులు.. పరుగెత్తించండి

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ఫోర్త్ (ఫ్యూచర్) సిటీ వరకు మెట్రో రైలును విస్తరించాలని, అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మెట్రో రెండో దశ విస్తరణ పనులకు సంబంధించిన పురోగతిపై ఆరా తీశారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో రైలు విస్తరణ పనులు, మూసీ పునరుజ్జీవం పనులు, జాతీయ రహదారుల నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్) పురోగతిపై ముఖ్యమంత్రి ఆయా శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో సంబంధిత అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు రాష్ట్ర అధికారులు సీఎంకు వివరించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు(36.8కి.మీ), రాయదుర్గం-కోకాపేటనియోపోలీస(11.6కి.మీ), ఎంజీబీఎస-చాంద్రాయణగుట్ట(7.5కి.మీ), మియాపూర్-పటాన్‌చెరు(13.4కి.మీ), ఎల్‌బీనగర్-హయత్‌నగర్(7.1కి.మీ)వరకు మొత్తం 76.4కిలోమీటర్లకు రూ.24,269 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవల్‌పమెంట్ యూనివర్సిటీ వరకు 40 కి.మీ మేర మెట్రో ప్రాజెక్టును విస్తరించాల్సి ఉందన్నారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని, అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపాలని ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ సంస్థలను మెట్రో విస్తరణలో భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు. మూసీ పునరుజ్జీవన పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని, ఈలోపు అందుకు అవసరమైన సర్వేలు చేపట్టాలని, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ బాపూఘాట్‌లో నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు, మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న వంతెన నమూనాలను పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే రెండున్నర కిలోమీటర్ల పొడవైన వంతెనను అద్భుతంగా నిర్మించాలని, సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం సూచించారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ ప్యారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా మీర్ ఆలం చెరువులోని మూడు ఐలాండ్స్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతోపాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంపీథియేటర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలని సూచించారు. చెరువులో నీటిని శుద్ధి చేయడంతోపాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని, పీపీపీ విధానంలో ఐలాండ్స్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. మీర్ ఆలం వంతెన అభివృద్ధి పనులతోపాటు ఐలాండ్స్ జోన్ అనుకుని ఉన్న జూపార్క్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. ఐలాండ్స్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని జూ పార్క్‌ను కూడా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

జాతీయ రహదారులకు భూసేకరణపై దృష్టి

రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రై పోర్టుకు రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. రీజినల్‌రింగ్‌రోడ్ సమీపంలో సరైన ప్రాంతంలో ఈ పోర్టు ఉండాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులకు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణభాగం డీపీఆర్ నివేదికను త్వరగా తెప్పించాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీసగఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించే జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలూ తయారు చేయాలన్నారు. భూసేకరణలో సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని సీఎస్ శాంతి కుమారికి సూచించారు.

### బడుగులకు కష్టం ఉందంటే

# మొదట స్పందించేది చంద్రబాబే

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

3మండలాలకు చెందిన 23మందికి 9.66లక్షల చెక్కుల పంపిణీ

మహాత్మా జ్యోతిబా పూలేకు ఘనంగా నివాళులర్పించిన సునీత

పూలే ఆశయాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



అనంతపురం అర్బన్ : బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు కష్టం ఉందంటే మొదట స్పందించేది.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన 23మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాలలోని వారికి 9లక్షల 66వేల



784రూపాయలు సాయం అందింది. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడు మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలే అంటరానితనం, కుల వివక్ష అనే రుగ్మతలతో పాటు స్త్రీలకు కూడా విద్య అవసరం అని మొట్టమొదట చెప్పింది పూలేనన్నారు. ఆయన చేసిన పోరాటాలు ఎంతో మందికి ప్రేరణగా నిలిచాయన్నారు. అందరికీ సమాన హక్కులు ఉండాలన్న పూలే ఆశయాలే టీడీపీకి సిద్ధాంతాలుగా మారాయన్నారు. ఈ రోజు ఎంతో మంది బడుగు, బలహీన వర్గాలవారు, మహిళలు చట్ట సభలకు వెళ్తున్నారంటే ఆ నాడు ఎన్టీఆర్ ఇచ్చిన అవకాశాల వలనేన్నారు. పూలే, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. ఈ రోజు పేదలు ఏ కష్టంలో ఉన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గానికి ఎంతో పెద్ద ఎత్తున సాయం చేశారన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న ఈ సాయానికి నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు....

## జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త..

జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి : మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త ,మంచి రచయిత అని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష అంటరనితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో బాలికల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు అంతేకాకుండా 18 73లో సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక సంస్థను ప్రారంభించి కుల వివక్ష లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు ఇలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని ఆయన బాటలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు .ఆయనకు ఘన నివాళులు అర్పిద్దామని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు కూటమి పార్టీల నాయకులు రామకృష్ణ ఓబుల్ రెడ్డి ,శివారెడ్డి సర్పంచ్ రవి , యాదాలంకాపల్లి హరి , పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నుండి రక్షణ : జిల్లా మలేరియా అధికారి ఓబులు



అనంతపురం, :అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మరువకొమ్మ కాలనీలో జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు సహాయ మలేరియా అధికారితో కలిసి ఫ్రైడే డ్రై డే డే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఇంటి పరిసరాలలో మంచినీటిని నిలువ చేసే డ్రమ్ములు,నీటి తొట్టెలు, పూల కుండీలు మరియు డ్రైనేజీలలో లార్వా కొరకు వెతికారు. అక్కడక్కడ నీటి తొట్టెలు మరియు డ్రమ్ములలో లార్వాను కనుగొని వారానికి ఒకసారి తాగునీటి వనరులను శుభ్రపరచుకొని లార్వా లేకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా చేసి దోమ లార్వాల గురించి ప్రజలకు మంచి అవగాహన కల్పించి దోమల పెరుగుదలను అరికట్టి దోమల వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ వంటి జబ్బులకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కాలనీలో లార్వా పెరిగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ఇక్కడ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా మలేరియా సిబ్బందికి సూచించారు. అనంతరం ఫైలేరియాతో ఇబ్బంది పడుతున్న ఆయేషా అనే మహిళకు మార్బిడిటీ మేనేజ్మెంట్ మరియు డిఫార్మిటీ ప్రివెన్షన్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, అర్బన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, మద్దయ్య, మలేరియా సూపర్వైజర్ శ్రీధర్ మూర్తి, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శి కల్పన ఆశా కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన

# మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

మహాత్మ జ్యోతిబా పూలే బాటలో మనమందరం పయనించాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనించాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, డిఆర్ఓ ఏ.మలోల అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటే వారి కుటుంబము బాగుంటుందని, సమాజం, దేశం బాగుంటుందని, అప్పటిలోనే స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి మహిళల కోసం ఓ ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతేకాకుండా వారి శ్రీమతి అయినటువంటి సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, వారిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయ రాలినిగా చేసిన మహనీయుడని అన్నారు. ఈ భారతదేశంలో మహాత్మా అని ఇద్దరినీ అంటారని, ఒకడు మహాత్మా గాంధీ అయితే మరొకరు మహాత్మ జ్యోతిబా పూలే మాత్రమే అని సామాజిక సంస్కరణలు, మానవ హక్కులు, సమ సమాజ స్థాపన, మహిళల విద్యాభివృద్ధికి నాంది పలికిన మహాత్ముడని అన్నారు. వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనపై ఉందని తెలిపారు. వెనుకబడిన తరగతుల వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుతున్నదని వీటన్నింటిని ఉపయోగించుకుని బీసీ వర్గాల ప్రజలు మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక సంస్కరణల నాంది పలికి, సామాజిక అసమానతల మీద పోరాటం చేసి మహాత్మా అని పేరు పొందినటువంటి మహానుభావుడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని అధికారికంగా జరుపుకోవాలని ఆదేశించారని, మహాత్మ జ్యోతిబా పూలే ఆదర్శ బాటలో మనమందరము నడవాలన్నారు. జిల్లాలో అక్షరాస్యత పెరగాలని, ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో అనంతపురం జిల్లా నందు స్వయం ఉపాధి పథకం ద్వారా అర్హులైన 477 మంది లబ్ధిదారులకు రూ. 11.61 కోట్ల మెగా చెక్ ను అందించే కార్యక్రమాలను చేపట్టుతున్నదని అన్నారు. అన్ని మండలాలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ లలో లబ్ధిదారులను ఎంపిక చేసి వీరికి అందజేయడం జరుగుతుందనన్నారు. ప్రజలందరూ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేయడం జరుగుతుందని, దీనిని వెనకబడిన వర్గాల ప్రజలు అందరూ ఉపయోగించుకునే విధంగా ఇప్పటి వరకు లబ్ది చేకూరాలని కుటుంబాలకు దీనిని పొందాలని అన్ని కుటుంబాలు బాగు కావాలని ఈ ప్రభుత్వం ఆశిస్తున్నదని తెలిపారు.అనంతపురంలో వేసవికాలంలో వివిధ ఇంజనీరింగ్ పనులు రోడ్లు, వంతెనలు, వాటర్ ట్యాంకులు, వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అనంతపురం జిల్లా నందు గౌరవ పార్లమెంటు సభ్యులు జిల్లాకి మంచి చేయాలని ఉద్దేశంతో అధికారులను, వివిధ సంస్థలను కలిసి అభివృద్ధి బాటకు కృషి చేస్తున్నారన్నారు. ఈ మధ్యనే జిజిహెచ్ లో అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రారంభించడం జరిగిందని, ఎంపీ నిధుల నుండి 12 లక్షలు నిధులను మంజూరు చేసి ఏర్పాటుకు కృషి చేశారని, ఇలాంటి మదర్ మిల్క్ బ్యాంకులు హైదరాబాదు, తిరుపతి తర్వాత అనంతపురంలో ఏర్పాటు చేసుకున్నందుకు మనమంతా గర్వించదగ్గ విషయమని అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి ఈ ప్రభుత్వం అందరి భాగస్వామ్యంతో మీరు చేసే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు.సమావేశంలో వాల్మీకి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళ ఆదినారాయణ, రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు.అనంతరం బిసి కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ మరియు కాపు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 477 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 77 లక్షల సబ్సిడీ మరియు 6 కోట్ల 84 లక్షలు బ్యాంకు లోను మొత్తము 11.61 కోట్లు మెగా చెక్కును పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా యోగ ,వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు అనంతపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# బడుగుల ఆశాజ్యోతి... మహాత్మా జ్యోతిబా పూలే

మహిళలకు విద్యావకాశాలు కల్పించిన సంఘసంస్కర్త...

సమ సమాజ స్వాప్నికుడు పూలే....

జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



పుట్టపర్తి, : బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఉదయం జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిఆర్ఓ విజయ సారథి, కలెక్టరేట్ ఏ.వో.వెంకటనారాయణ, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పుట్టపర్తిలోని గణేష్ సర్కిల్ వద్దనున్న ఏపీజే అబ్దుల్ కలాం మైనారిటీ కమ్యూనిటీ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మనుషులంతా సమానత్వంతో జీవించాలని మహాత్మ పూలే ఆకాంక్షించినట్లు తెలిపారు.అంతేగాక అగ్ర వర్ణాలకు, ఆధిపత్యవాదానికి వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని తెలిపారు. విద్యా వికాసంతోనే వివక్ష నిర్మూలన సాధ్యమవుతుందని నమ్మిన గొప్ప స్వాప్నికుడని, బాల్య వివాహాలు, సతీసహగమనం నిర్మూలన కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారన్నారు.దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం మహాత్మా పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జ్యోతిబాపూలే జన్మించారన్నారు. ఆనాటి కుల వ్యవస్థ, సామాజిక అసమానతలపై ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితమే అప్పటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అన్నారు. ముఖ్యంగా బాలికా, మహిళా విద్య అవసరాన్ని ఆనాడే గుర్తించి, 1848లో ప్రత్యేకంగా మహిళల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేకి ఇంట్లోనే విద్య నేర్పించి, మహిళాభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆనాడు జ్యోతిరావు పూలే దంపతులు చేసిన కృషి ఫలితంగా నేటి సమాజంలో స్త్రీ విద్యకు ఎంతో ప్రాధాన్యత లభిస్తోందన్నారు.పూలే అనుసరించిన సామాజిక సమానత్వ ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకమైందన్నారు. అంతేగాక మానవ హక్కులు, కులాల మధ్య సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం ప్రాధాన్యతను గుర్తించి, వాటి సాధన దిశగా కార్యాచరణకు నాంది పలికిన గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే అని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జ్యోతిబాపూలే ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రాధాన్యత క్రమంలో కార్యక్రమాలను రూపొందించుకొని బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకం ద్వారా అర్హులుగా ఎంపికైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థిక చేయూతను అందించారు.2024- 25 ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ ద్వారా 489 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 12. 45 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎల్ డి ఎం రమణమూర్తి వివిధ శాఖల అధికారులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, నాయకులు సామకోటి ఆదినారాయణ, శ్రీరాములు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన కార్మికులకు న్యాయం చేయండి.

-దొంగ పట్టాలతో నిజమైన కార్మికులకు అన్యాయం.

-650-2 లో దొంగ పట్టాలతో అనాధికారికంగా నిర్మాణం చేపడుతున్న వాటిని తొలగించాలి.

-సిపిఐ ఆధ్వర్యంలో కాలేజీ సర్కిల్ నుండి గాంధీనగర్ మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు బైకు ర్యాలీ.

-అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ధర్నాకు శ్రీకారం.

-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు.



ధర్మవరం : ధర్మవరం పట్టణంలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్స్ కార్మికుల ఇళ్ల పట్టాల విషయంలో న్యాయం చేయాలని ఈరోజు పట్టణంలో స్థానిక కాలేజీ సర్కిల్ నుండి కళాజ్యోతి ఎన్టీఆర్ సర్కిల్ గాంధీనగర్ సర్కిల్ మీదుగా మున్సిపాలిటీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటీ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు, చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవి కుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్. ఎలక్ట్రానిక్స్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లక్ష్మీనారాయణ తాజ్ ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాటమయ్య హాజరు కావడం. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ........ సర్వేనెంబర్ 650 -2 లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్ కార్మికులకు రెండు ఎకరాలు భూమి ప్రభుత్వం కేటాయించింది. కానీ భూమి విలువ పెరగడంతో కొంతమంది అక్రమదారులు ఆక్రమించడానికి దొంగ పట్టాలు సృష్టించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. సాక్షాత్తు వీటి పైన తాసిల్దార్ అవన్నీ కూడా ఫేక్ పట్టాలుగా గుర్తించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ఫేక్ పట్టాలతో భూ ఆక్రమణ చేసి నిర్మిస్తున్న వాటిని తొలగించి కార్మికులకు న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా నాయకులు లలితమ్మ,లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్ నాయకులు భాష,అన్వర్,ఆంజనేయులు,ప్రకాష్, చిన్న, సిపిఐ నాయకులు శ్రీధర్,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరియు శిశు మరణాలు నివారించాలి : డిఎంహెచ్ఓ



అనంతపురం, :నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన మార్చి మాసంలో జిల్లాలో 15 శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగగా, మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశు మరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణంకానీ, మాతృ మరణంకానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీలపట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నా ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న, యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశు వు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, డా.శ్రీనివాసులు, డా.అరుణలత, డా.బాబ్ జాన్, యంపిహెచ్ఈఓ లక్ష్మన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలో మహాత్మా అని మొట్టమొదటి పిలిపించుకున్న వ్యక్తి పూలే

ఆ మహనీయుని బాటలోనే టీడీపీ నడుస్తోంది

పూలే జయంతి వేడుకల్లో అర్బన్ టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు ఘనంగా పూలే జయంతి వేడుకలు



అనంతపురం అర్బన్ : దేశంలో మహాత్మా అని మొట్టమొదట పిలిపించుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో జ్యోతిబా పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే ఆశయాలు కొనసాగిస్తామని నాయకులు ప్రతిన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పూలే జయంతిని ఘనంగా నిర్వహించామన్నారు. పూలే దళితులు, మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారని.. అంటరానితనం, కుల వ్యవస్థను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనదన్నారు. మహిళల విద్య కోసం ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలను ప్రారంభించారన్నారు. ఆ మహనీయుడు కలలు కన్న విధంగానే బడుగుబలహీన వర్గాలకు, మహిళలకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యమిచ్చిందన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా పురోభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. ఆ మహనీయుల అడుగుజాడల్లో మేమంతా నడుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, టిడిపి నాయకులు దగ్గుపాటి రాజా, నెట్టెం బాలకృష్ణ, జోగి రాజేంద్ర, కాయగూరల శ్రీధర్ రాయల్, నారాయణస్వామి యాదవ్, మణికంఠ బాబు, వేలూరు మారుతి నాయుడు, ఓంకా రెడ్డి, తాటి మధు, కృష్ణం రఘు, కదిరప్ప, వడ్డే వెంకటేష్, సిరిశాల రాంబాబు, బళ్లారి గోపాల్, ఎన్బికె నారాయణస్వామి, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, వడ్డే హరి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు సేవ చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు సేవ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.అధికారులను ఆదేశించారు. 108 ప్రాథమిక సహకార సంఘముల కంప్యూటరీకరణ పూర్తి చేసుకొని రాష్ట్రములో రెండవ స్థానములో వున్నందున శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ లను జిల్లా సహకార శాఖ అధికారిణి, శ్రీమతి అరుణ కుమారి, సహకార బ్యాంక్ సీఈఓ శ్రీమతి సురేఖ రాణి కలిసి వారి సహకారమునకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్లతో కేక ను కట్ చేయించి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ లోసూచించిన విధంగా 'సహకారం ద్వారా సమృద్ధి' స్ఫూర్తిగా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కంప్యూటరీకరించిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యువల్ విధానం లో లావాదేవీలు నిర్వహించరాదని కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఎల్ సి ఓ ప్రభాకర్ రెడ్డి ,డిపీడీఎం తేజస్విని ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉప కరణ సామాగ్రి పంపిణీ.

-ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్.



ధర్మవరం : ధర్మవరం పట్టణంలోని ఎల్సికేపురంలో గల భవిత సెంటర్ నందు ప్రభుత్వం వారు అలిమికో కంపెనీ ద్వారా ఐదు మంది దివ్యాంగ పిల్లలకు ఉపకరణ సామాగ్రిని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఎంఈఓ లు మాట్లాడుతూ..... వినికిడి లోపం గల పిల్లలకు వినికిడి యంత్రాలను, నడవలేని పిల్లలకు రోల్ లెటర్స్ ను, కూర్చోలేని పిల్లలకు సిపి కుర్చీలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని రకాలుగా వివిధ పథకాలతో పాటు విద్యకు సంబంధించి ప్రత్యేకంగా సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగప్ప ,భవిత స్కూల్ టీచర్లు సరస్వతి, మల్లికార్జున సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలి

అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ లో 100% నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : అనంతపురము జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మతో కలిసి అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయుట, భవన మరియు ఇతర నిర్మాణ కార్యకర్తల సంక్షేమ సెస్ చట్టం,1996 ప్రకారం సెస్ వసూలు చేయడం, బాల కార్మికుల నిషేధం మరియు వారి యొక్క సంక్షేమం,పునరావాసంనకు సంబంధించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా జిల్లాలో ఉన్న అర్హత కలిగిన అసంఘటిత రంగ కార్మికులనుఈ-శ్రమ్ పోర్టల్ నందు లబ్ధిదారులుగా నమోదు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా రానున్న రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలను వారికి అందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ అసంఘటిత రంగ కార్మికులను 100% నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ వర్కర్లు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక బృందాల లబ్ధిదారులు అందరిని కూడా నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్లను, ఆశా వర్కర్లను, అంగన్వాడీ వర్కర్లను కూడా ఈ పోర్టల్ నందు నమోదు చేయించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరే కాకుండా ఇతర వృత్తులలో ఉన్న వారిని కూడా ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయాల్సిందిగా కార్మిక శాఖను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికుల సెస్ వసూలుకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, ప్లాన్ అప్రూవల్ అథారిటీలందరూ ప్రతినిర్మాణంపై మొత్తం వ్యయంలో ఒక శాతం సెస్ వసూలు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు మరియు స్థానిక సంస్థలు ఒక వారం రోజుల లోపే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సెస్ వివరాలను కార్మిక శాఖకు అందజేయాల్సిందిగా సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు మరియు స్థానిక సంస్థలు తాము చేసే ప్రతి పని యొక్క వివరాలను మరియు సెస్ వసూలుకు చెందిన వివరాలను అనుబంధం 3 మరియు 4 నందు పొందుపరచి కార్మిక శాఖకు అందజేయాలన్నారు. ప్లాన్ అప్రూవల్ అథారిటీలు వారి వివరాలను అనెక్సర్ 5 నందు ఇవ్వాలన్నారు. సెస్ చెల్లింపులు చేయడం వలన నిర్మాణరంగం మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల ప్రయోజనాలకు ఆ డబ్బులు గరిష్టంగా ఉపయోగపడే అవకాశం ఉందని అంతేకాకుండా వారి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు సైతం వాటిని ఉపయోగించవచ్చునన్నారు. నిబంధనలు పాటించని మరియు వివరాలను సకాలంలో అందించని శాఖలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. బాల కార్మికుల నిషేధానికి సంబంధించి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రతి బాల కార్మికుని యొక్క ప్రొఫైల్ మరియు ట్రాక్ రికార్డులను మెయింటైన్ చేయాలని వారికి సంపూర్ణమైన పునరావాసాన్ని కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రాసిక్యూషన్, మినిమం వేజెస్ పైన, బాల కార్మికుల పై చర్యల నివేదికను సమర్పించాలని కార్మిక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బాల కార్మికునికి సంపూర్ణమైన పునరావాసాన్ని కల్పించాలని, తిరిగి పని ప్రదేశంలోకి వెళ్ళనీయకుండా కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట ప్రకారం కోర్టుల ద్వారా కేసెస్ ఫైల్ చేసి ఆయా కేసుల వివరాలను పొందుపరచాలని కార్మిక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని ఇందుకు అధికారులందరూ సహకరించి బాగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మీ నర్సయ్య, అనంతపురం సహాయ కార్మిక అధికారులు రాధా రమాదేవి, సుజాత తాడిపత్రి సహాయ కార్మిక అధికారి ప్రతాప్ నాయుడు, జెడ్పి సీఈవో రామచంద్రా రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, చేనేత శాఖ ఏడి శ్రీనివాసరెడ్డి, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో..... ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.

-బడుగుల ఆశాజ్యోతి.... మహాత్మ జ్యోతిరావ్ పులే.. జయంతి వేడుకలు.

-ఘనంగా మహానేత మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలు.

-అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజల సమాన హక్కుల కోసం ఉద్యమించిన సంఘసంస్కర్త.

-మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన మహానేత మహాత్మా జ్యోతిరావ్ పూలే.

- మంత్రి నియోజకవర్గం ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : మహానేత, సామాజిక న్యాయ పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే గారి 199వ జయంతి సందర్భంగా ధర్మవరం కాలేజీ సర్కిల్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు మరియు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల . ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ....... మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవిత విధానం, ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని, బహుజనుల అభ్యున్నతికి ఆయన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళల విద్యకు మొదటి అడుగు వేసిన మహాత్మా పూలే అని, సమానత్వం కోసం ఆయన చేపట్టిన ఉద్యమాలు నేటికీ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని వారు చెప్పారు. అందరూ కలిసి మహాత్ముడి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా పని చేయాలని సంకల్పం చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే సత్య శోధక్ సమాజ్ ద్వారా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ఉద్యమించిన సంఘసంస్కర్త, సామాజికవేత్తన్ని కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా కృషికి ఎనలేని సేవ చేసిన మొట్టమొదటిగా స్థానికంగా బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొ ట్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, మాజీ రూరల్ అధ్యక్షు భక్తవత్సల నాయుడు, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గీతా మాధురి , లక్ష్మీ ప్రసన్న, చిగురుపాటి లక్ష్మీ, మైనార్టీ నాయకులు నబి రసూల్, చంద్రమౌళి, శేఖర్ చంద్రశేఖర్, శ్యామ్ రావు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, మిరియాల అంజి, గుండా పుల్లయ్య, పోతు నాగేపల్లి లక్ష్మీనారాయణ, రాధమ్మ మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యన్నా మంచి మనసుతో.... పేద కుటుంబానికి.... ఆర్థిక సహాయం.

-సత్తన్న శభాష్... అంటున్న నియోజకవర్గ ప్రజలు.

-అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహాయం.

-ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంది.

-మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం : ధర్మవరం గాంధీనగర్ కి చెందిన వడ్డే శ్రీనివాసులు తీవ్ర అనారోగ్యంతో మంచాన పడిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించి. నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కి తెలియజేయడంతో వారు వెంటనే శ్రీనివాసులు నివాసానికి వెళ్లి, ఆ కుటుంబ పరిస్థితిని సమీక్షించి తక్షణ అవసరాల కోసం నగదు సహాయం మరియు వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...... శ్రీనివాసులు ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అన్ని వైద్య సహాయాన్ని ప్రభుత్వం అందించనుందని హామీ ఇచ్చారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్నా, ప్రభుత్వం ప్రజల వెంటే ఉంటుంది. శ్రీనివాసులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. వారి కుటుంబానికి అవసరమైన అన్ని మద్ధతులు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి బాధితుడికి సకాలంలో సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆ పరిసర ప్రాంత ప్రజలు సత్తన్న శభాష్ అన్న, మీ సహాయం ఆ కుటుంబం మరువలేదన్న అని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గీతా మాధురి , లక్ష్మీ ప్రసన్న, చిగురుపాటి లక్ష్మీ, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర, బిల్లే శ్రీనివాసులు, కృష్ణాపురం జమీర్, శ్యామ్ రావు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం విధుల్లో బ్యుజీగా ఉన్న పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి

విధుల్లో ఎదురవుతున్న ఒత్తిడిని అధిగమించేందుకు యోగా నిర్వహణ

జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ పరేడ్ మైదానంలో సిబ్బందికి యోగా సాధన



అనంతపురం : విధుల్లో నిత్యం బ్యుజీగా ఉన్న జిల్లా పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక దృష్టిసారించారు. విధుల్లో ఎదురవుతున్న ఒత్తిడిని అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా యోగా సాధన చేయిస్తున్నారు. శుక్రవారం స్టాఫ్ పరేడ్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ పరేడ్ మైదానంలో సిబ్బందితో యోగా చేయించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ల ఆధ్వర్యంలో యోగాకు సంబంధించి సూక్ష్మ వ్యాయామాలు, సర్వాంగసనం, పశ్చిమోత్తాసన, వజ్రాసనం, శశాంకాసనం, మండూకాసనం, తాడాసనం, మరియు ప్రాణాయమాలు చేయించారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ మరియు డీఎస్పీలు మాట్లాడారు. భారతీయ సంస్కృతి, విలువల్లో యోగా అత్యంత విలువైనది. మన పూర్వీకులు నుండీ వచ్చిన గొప్ప సంపద ఇది. ప్రస్తుత పరిస్థితుల్లో మనకు ఎదురవుతున్న సవాళ్లు, జీవన విధానం నేపథ్యంలో యోగ సాధన కీలకంగా మారింది. మనం ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడానికి యోగ సాధన తోడ్పడుతుంది. ఒత్తిడి, ఆందోళనల నుండీ ఉపశమనం కల్గిస్తుంది. యోగా సాధన వల్ల మానసికంగా, భౌతికంగా దృఢత్వం కల్గి ఉంటారు. ప్రతీ ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ స్పెషల్ పార్టీ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందుబాటులో చలివేంద్రం



అనంతపురం : విద్యార్థులకు అందుబాటులో వర్సిటీ ముఖ ద్వారం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్కేయూ ఇంచార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ అనిత పేర్కొన్నారు. శుక్రవారం ఎస్కేయూ ముఖ ద్వారం వద్ద బీసీ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు మల్కారి లక్ష్మణరావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇంచార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో వర్సిటీ ముఖ ద్వారం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉద్యోగులకు విద్యార్థులకు ప్రయాణికులకు మంచినీరు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కృష్ణకుమారి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, పరీక్షల కంట్రోలర్ లోకేష్, నాన్ టీచింగ్ అధ్యక్షుడు తిమ్మప్ప, ఉపాధ్యక్షుడు కురబ నాగ ముని, కార్యదర్శి సాకే మారుతి, తదితరులు పాల్గొన్నారు.ఫోటోబీ చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఉపకులపతి ప్రొఫెసర్ అనిత, రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు తదితరులు

## జిల్లా పోలీసుశాఖకు అందించిన సహకారాన్ని మరువలేము

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్.,**

**జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్పీ**

**బదిలీ అయిన జిల్లా న్యాయమూర్తి సేవలను కొనియాడి, జ్ఞాపికను అందజేసిన జిల్లా ఎస్పీ**



: -విజయనగరం) విజయనగరం జిల్లాలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పని చేస్తూ ఇటీవల గుంటూరు జిల్లాకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా బదిలీ అయిన బి.కళ్యాణ చక్రవర్తి గార్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 11న జిల్లా కోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి, పోలీసుశాఖకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపి, జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా జిల్లాలో సమర్ధవంతంగా పని చేసి, గుంటూరు జిల్లాకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా ఇటీవల బదిలీ అయిన బి.కళ్యాణ చక్రవర్తిని జిల్లా కోర్టులో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మర్యాద పూర్వకంగా కలిసి, జ్ఞాపికను బహూకరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పోలీసుశాఖకు కళ్యాణ చక్రవర్తి మంచి సహకారాన్ని అందించారని ఆయన సేవలను కొనియాడారు. పోలీసు, న్యాయ శాఖలు సమన్వయంతో పనిచేసి, పలు కేసుల్లో నిందితులు శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టారన్నారు. 2013సం.లో డైరెక్టు రిక్రూట్మెంట్ ద్వారా జిల్లా జడ్జిగా ఎంపికైన శ్రీ కళ్యాణ చక్రవర్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాంపల్లి, మెదక్ జిల్లాల్లోను, రాష్ట్రాల పునర్విభజన తరువాత రాజమండ్రి, కడప, విజయనగరం జిల్లాల్లో పిడిజె గా సమర్ధవంతంగా పని చేసి, న్యాయశాఖ ప్రతిష్టను ఇనుమటింప జేసారన్నారు. జిల్లాలో పని చేసిన కాలంలో పోలీసుశాఖతో సమన్వయంతో పని చేస్తూ, మంచి సహకారాన్ని అందించారని ఆయన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నూతనంగా బదిలీ అయిన గుంటూరు జిల్లాలో కూడా సమర్ధవంతంగా పని చేసి, న్యాయశాఖ ప్రతిష్టను మరింతగా ఇనుమటింప జేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆకాంక్షించారు.

## సుందరయ్యగూడలో 870 లీ. నాటుసారా స్వాధీనం

**ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు**



పార్వతీపురం, సీతంపేట మండలంలోని సుందరయ్యగూడ గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించి 870 లీటర్ల నాటు సారాతో పాటు 1250 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు తెలిపారు. అంతర్ జిల్లా దాడులలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మరియు శ్రీకాకుళం జిల్లా కొత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆకస్మిక దాడులు చేసినట్లు చెప్పారు. దాడుల్లో నాటు సారాయి తయారుచేస్తున్న సుందరయ్య గూడకు చెందిన పూయకు మురళి బిడ్డ, ఆదినారాయణ, పూయక సంజీవ రావులను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. 870 లీ. నాటు సారాని, సారా తయారీకి ఉపయోగించబడే 1250 లీటర్ల బెల్లం పులుపులను ధ్వంసం చేశామన్నారు. అలాగే వారికి బెల్లం సరఫరా చేసిన కొత్తూరు మండలంలో గల లబ్బ గ్రామానికి చెందిన బెల్లపు వ్యాపారి జామి సురేష్ పై కూడా కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. నవోదయం 2.0లో భాగంగా నాటు సారా తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.ఎస్.దొర తెలిపారు. ఈ దాడుల్లో పాలకొండ మొబైల్ పార్టీ సిఐ మురళి, కొత్తూరు సిఐ కిరణ్మయి, పాలకొండ ఎస్సైలు జి.ఫణింద్రబాబు,ఎల్.తిరుపతి రావు,ఎ. వాసుదేవరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో ఏనుగుల తరలింపు




రాముడుగూడ (కురుపాం), : ఏనుగులను ప్రస్తుతం ఉన్న ప్రాంతాల నుంచి త్వరలో తరలిస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. పంటలకు భారీ నష్టం వాటిల్లిందని, అటవీ శాఖను కూడా చూస్తున్న ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆమె తెలిపారు. ఏనుగులను తరలించేందుకు కుమ్కీ ఏనుగులు వస్తాయని ఆమె తెలిపారు. కురుపాం మండలంలోని మారుమూల గ్రామాల్లో రెండు రోడ్లను మంత్రి ప్రారంభించారు. జి శివాడ నుంచి రాముడుగూడ వరకు రూ.90 లక్షలతో నిర్మించిన రహదారి, రూ.2 కోట్లతో రాముడుగూడ నుంచి కిడవాయి వరకు నిర్మించిన మరో రహదారిని మంత్రి ప్రారంభించారు. ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద రోడ్లు నిర్మించారు. 72 రోడ్లు వేయడానికి రూ.99 కోట్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. కురుపాం మండలంలో 195 అనుసంధానం లేని గ్రామాలు ఉన్నాయని, దశల వారీగా కనెక్టివిటీ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో హాస్టల్ నిర్వహణ, మౌలిక సదుపాయాల కోసం రూ.156 కోట్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. జూన్ 1 నుంచి అమ్మకు వందనం, మే నెలాఖరు నుంచి సుఖీభవ అమలు చేస్తామని మంత్రి చెప్పారు. గిరిజన యువతకు స్వయం ఉపాధి కోసం ట్రైకార్ రుణాలు అందజేస్తామని, బీసీలకు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. పాలకొండ, కురుపాం నియోజకవర్గాల అవసరాలకు అనుగుణంగా తోటపల్లి కాలువను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పూర్ణపాడు – లాబేసు వంతెన పనులు త్వరలో పూర్తి కానున్నాయని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్ లను కోరాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసం పీ4 అమలు చేస్తున్నామని, దీపం 2.0 కింద కోటి మంది మహిళలు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 950 అంగన్‌వాడీ పోస్టులను మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తామని ఆమె అన్నారు. అనంతరం గర్భిణీలకు జరిగిన సీమంతం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, అధికారులు, అనధికారులు హాజరయ్యారు.



## చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



భోగాపురం : భోగాపురం నాలుగో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా ప్రస్తుత కాలంలో చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగినంత శ్రద్ధ వహించాలని అంగన్వాడి సూపర్వైజర్ శాంతకుమారి పిలుపునిచ్చారు... పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అలవాటు చేయాలని.... ఫాస్ట్ ఫుడ్లో వైపు వారి మనసు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని.. లేని పక్షములో వాటిని తింటే వల్ల అనారోగ్యాలు ఏర్పడతాయి అని అన్నారు.. అంగన్వాడి కేంద్రం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు అందించిన వల్ల పిల్లల ఆరోగ్యవంతులుగా ఉంటానని ఆమె తల్లిదండ్రులకు సూచించారు..

### పరిశుభ్రతతోనే ఆరోగ్యము...



అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న మూడు నుంచి ఆరు ప్రజలకు పిల్లలు పరిశుభ్రంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం పద్మావతి పిలుపునిచ్చారు.. తల్లిదండ్రులు పిల్లలకు పలు రకాల ఫాస్ట్ ఫుడ్ లో ఉన్న వల్ల రోజురోజుకీ వారు ఆరోగ్యానికి వస్తున్నాయని.. అందుకు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలిని సూచించారు.. అలాగే పిల్లలకు ఏదైనా తినేటప్పుడు కానీ ఏ పని చేసినా తరువాత గాని చేతులు కడుక్కునే విధానం నేర్పించాలని. అన్నారు.. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతకుమారి.. అంగన్వాడి ఉపాధ్యాయులు తులసి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

# గృహ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

పార్వతీపురం,: జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రతీ మండలంలో నెలకు 1,000 గృహాలు పూర్తిచేయాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, కనీసం 500 గృహాలైన పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు. మే నెలలోగా 1600 గృహాలు పూర్తిచేసేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రతి మండలంలో వారానికి 100 గృహాలు పూర్తయితే గాని అనుకున్న లక్ష్యాలను సాదించలేరని తేల్చిచెప్పారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పలు అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద లబ్దిదారులకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరులో తహాశీల్దారు ఉదాశీనత వహిస్తున్నారని, ఇలా కొనసాగితే ఉపేక్షించబోమని అన్నారు. మంగళవారం నాటికి లబ్దిదారులకు అవసరమైన పత్రాలను తహాశీల్దారులు మంజూరుచేయాలని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాలను వినియోగం లోకి తీసుకురావాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించడం జరిగిందని, అనీమియా ఏక్షన్ కమిటీలు నిర్వహించి వాటిలో ప్రత్యేక అధికారులు పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు వయసుకు తగిన బరువు,ఎత్తు, నాణ్యమైన పౌష్టికాహారం, గర్భిణీలకు, బాలింతలకు ఇస్తున్న టిహెచ్ఎర్ సక్రమంగా ఇస్తున్నదీ, లేనిదీ వంటి అంశాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడా నీరు అందని గ్రామాలు ఉండరాదని, సమస్యలు రాక మునుపే ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి సమస్యలపై వివిధ పత్రికల్లో వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించాలని, సమస్య వచ్చిన తదుపరి పరిష్కరించే కన్నా, ముందే ఆ సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్బోదించారు. స్థానిక ఎంపిడిఓ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు దీనిపై అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 950 గ్రామాలు హైరిస్క్ గ్రామాలుగా ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారని, ఆయా గ్రామాల్లో దశల వారీగా స్ప్రేయింగ్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మే 1వ తేదీ నుంచి తొలి దశ స్ప్రేయింగ్ ప్రారంభం కానుందని, ముఖ్యంగా జియ్యమ్మవలస, కురుపాం, కొమరాడ, పాచిపెంట, సీతంపేట మండలాల్లోని గ్రామాల్లో స్ప్రేయింగ్ చేయించాల్సి ఉందని అన్నారు. దీనికి సంబంధించిన షెడ్యూలు ముందుగా పంపడం జరుగుతుందని, ఆయా తేదీల్లోని గ్రామాల్లో ముందుగా చాటింపు వేయించి, ప్రజలు సహకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, గృహ నిర్మాణ సంస్థ పీడీ పి.ధర్మచంద్రా రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్.విజయ్ స్వరూప్, డిఎల్డిఒలు, తహాశీల్దారులు, ఎంపిడిఓలు, గృహ నిర్మాణ సంస్థ డీఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి పెద్దపీట

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే**

**పూలే జయంతి సభలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడి**







పార్వతీపురం, : రాష్ట్ర ప్రభుత్వం మునుపున్నెడు లేని విధంగా బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. బీసీలకు రక్షణ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడమే కాకుండా నామినేటెడ్ పోస్టులు, చట్ట సభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషనును కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిదని ఆమె కొనియాడారు. కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతీభా పూలే 199వ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జెసీ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవలతో కలిసి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పూలే చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డా. బాబు జగ్గీవన్ రామ్, జ్యోతీరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులను ఈ మాసంలో స్మరించుకొని జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం గర్వకారణమని అన్నారు. గాంధీ తర్వాత మహాత్మా బిరుదును పొందిన మహోన్నత వ్యక్తి పూలే అని ప్రశంసించారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, క్రమశిక్షణ ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవల్సిన తరుణమిదని పేర్కొన్నారు. అణగారిన వర్గాల వారు కులవివక్షకు గురయ్యే కాలంలో అలుపెరగని పోరాటం చేసి బీసిల పాలిట ఆరాధ్య దైవం అయ్యారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తుందని తెలిపారు. బీసీల్లోని వివిధ కులవృత్తుల వారి కోసం ఆదరణ పథకాన్ని పునరుద్దరించి పనిముట్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టే గృహ నిర్మాణాల కొరకు బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ.50వేలను ఈ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. స్వయం ఉపాధి కింద బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.900 కోట్ల రుణాలను మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. బీసీలకు 50 శాతం సబ్సిడీతో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కుల, మత వర్గాలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని వసతి గృహాలకు మరమ్మతులు చేపట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, బీసీ సంక్షేమ వసతి గృహాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దేందుకు నిధులను కేటాయించినట్లు చెప్పారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు ప్లేటు, గ్లాసు, దుప్పటి , పుస్తకాలు వంటివి పంపిణీ చేశామని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసుకునేలా గ్రామ సర్పంచులకు నిధులను కేటాయించామని గుర్తుచేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రులు బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని వివరించారు. కార్పొరేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వెనుకబడిన కుటుంబాలను సంపన్నవర్గాలు దత్తత తీసుకునే పీ-4 విధానానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి స్పష్టం చేశారు. జిల్లాలో 50 శాతానికి పైగా బీసిలు ఉన్నారని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 2,929 మంది బీసీ లబ్ధిదారులకు రూ.35 కోట్ల మేర రుణాలను అందిస్తున్నామన్నారు. అనంతరం 124 మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల 71 లక్షల 50వేల మెగా చెక్కును, వ్యవసాయ, ఇతర పనిముట్లను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేసారు. పీఎంఈజీపి కింద రూ.15 లక్షలు విలువ గల బొలోరా వాహనం మరియు డిజె సౌండ్ సిస్టంను, రూ.1.00 లక్ష విలువైన ఆవును, రూ.50వేల విలువ గల కుట్టు మిషనును మంత్రి లబ్ధిదారులకు అందజేసారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2011 సం. జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 49 శాతం మేర నిరక్షరాస్యత ఉందని, కాని ఆ రోజుల్లోనే నిరక్షరాస్యత ఉండరాదని ఆలోచన చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మగవారితో పాటు స్త్రీలకు కూడా చదువు ఉండాలని, వారి కోసం ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించి దేశంలోనే తొలిసారిగా బాలహత్య ప్రతిబంధక్ గృహ కేంద్రాన్ని





స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు.అలాగే దేశంలోనే తొలిసారిగా సత్య శోధక సమాజాన్ని స్థాపించి, సంస్కరణోద్యమాన్ని చేపట్టి, కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించారని కలెక్టర్ గుర్తుచేసారు. సమాజంలో సమానత్వం అనేది ఉండాలని, మనమంతా వసుధైక కుటుంబం అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు. పూలే ప్రతి రోజూ పుస్తక పఠనం చేసేవారని, ఆయన స్పూర్తితో నేటి విద్యార్థులందరూ పుస్తక పఠనం అలవర్చుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. బీసీల సంక్షేమం కొరకు జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని, అందులో భాగంగా రూ.35 కోట్ల రుణాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 14 బీసీ సంక్షేమ వసతి గృహాలుండగా, వాటికి మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయని అన్నారు. అలాగే బీసీ విద్యార్థులకు డిఎస్సీ కోచింగ్, ఉపకార వేతనాలు, జీవనోపాధుల నిమిత్తం రూ.247 కోట్ల నిధులను మంజూరుచేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. వ్యవసాయ రంగంలో కూడా బీసీలు అభివృద్ధి చెందాలని రూ.10 కోట్ల విలువ గల ఆధునిక వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పూలే చూపిన బాటలో యువత ముందుకు సాగాలని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కొరకు కృషి చేసిన ముగ్గురు మహనీయుల జయంతి ఈ మాసంలో జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. బీసీలు తలెత్తుకునేలా తిరుగుతున్నారంటే అది ఆయన కృషి ఫలితమేనని గుర్తుచేసారు. మహిళలకు విద్య ఉండాలని, ఆ రోజుల్లోనే ప్రత్యేకంగా మహిళా పాఠశాలను ప్రారంభించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, బీసీలకు రాష్ట్ర మంత్రులుగా పదవులిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదని కొనియాడారు. బీసీ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు నిధులు కేటాయించడం జరిగిందని, కులవృత్తుల కొరకు అదనంగా రుణాలను మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు కుట్టుమిషన్లు, టైలరింగులో శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలను చేపట్టి ప్రపంచానికి పోటీగా బీసీలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవలు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన పూలే చేసిన కృషిని కొనియాడారు. సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పూలే, సావిత్రీభాయి అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మహిళలకు విద్య, హక్కులు కొరకు ఆ రోజుల్లోనే పోరాటం చేసారని తెలిపారు. ప్రభుత్వం కూడా అటువంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో నడవాలని కోరుకుంటుందని, ఆ దిశగా అధికారులు నడవాలని కోరారు. వెలమ కార్పొరేషన్ డైరక్టర్ జి.వెంకట నాయుడు, వెలమ సంఘం డైరక్టర్ కె.మధుసూధనరావు, పువ్వల లావణ్య, కాపు కార్పొరేషన్ డైరక్టర్, బీసీ సంఘ నాయకులు గబ్బాన సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ దేశానికి, సమాజానికి పూలే అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కర రావు, జిల్లా వ్యవసాయ, పశు సంవర్ధక శాఖాధికారి కె.రాబర్ట్ పాల్,డా. ఎస్.మన్మథరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధా రాణి, ఇతర జిల్లా అధికారులు, బీసీ సంఘ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో వ్యక్తి అరెస్టు



( విజయనగరం- విజయనగరం రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పక్కన ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ వద్ద ఒక వ్యక్తి గంజాయి ప్యాకెట్‌ని కలిగి ఉండి గంజాయిని విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న విజయనగరం ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, %ూ×% రామ్ గణేష్, ఎస్పీ ఆదేశాల మేరకు, వారి సిబ్బందితో గంజాయి కలిగిన ముద్దాయి అయిన, ముక్ంద బహర్‌దలై తండ్రి రమాకాంత్ బెహర్‌దలై, వయస్సు: 32 సంవత్సరాలు, క్షత్రియ కులం, లాటింగి గ్రామం, అనుగూరు పంచాయితీ, ఆర్. ఉదయగిరి పి యస్ గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం, అను నిందితుడి నుండి 6 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి సదరు ముద్దాయిని కోర్టులో హాజరు పరచగా,14 రోజుల రిమాండ్ విధించారని ఒకటో పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## నేడు అన్ని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయాలు పనిచేస్తాయి

**జిల్లా రిజిస్ట్రార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ.**

పార్వతీపురం : : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండవ శనివారం ఏప్రిల్ 12న కూడా ఉదయం 11 నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయాలు అన్ని పనిచేయాలని ఆదేశించిన నేపథ్యంలో, పార్వతీపురం మన్యం జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గం.ల వరకు ఈ రెండవ శనివారం ఏప్రిల్ 12న పనిచేస్తాయని జిల్లా రిజిస్ట్రార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ పి.రామలక్ష్మి పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శాఖకు సంబంధించి రిజిస్ట్రేషన్ తో సహా అన్నీ సేవలు పొందవచ్చునని తెలియజేశారు.

## నవకల్పనలే ప్రగతికి సోపానాలు!

మన చిన్నారులు, యువతలో శాస్త్రవిజ్ఞానం పట్ల అనురక్తినీ... దేశాభివృద్ధికి సైన్స్, సాంకేతికతలను చోదకశక్తులుగా ఉపయోగించాలన్న ఆసక్తినీ మరింతగా పెంపొందించాలి. పరిశోధన, నవకల్పనలను జోరెత్తించాలి. మన చిన్నారులు, యువతలో శాస్త్రవిజ్ఞానం పట్ల అనురక్తినీ... దేశాభివృద్ధికి సైన్స్, సాంకేతికతలను చోదకశక్తులుగా ఉపయోగించాలన్న ఆసక్తినీ మరింతగా పెంపొందించాలి. పరిశోధన, నవకల్పనలను జోరెత్తించాలి. తద్వారా యువతీ యువకులను 'వికసిత్ భారత్' సాధకులుగా తీర్చిదిద్దవచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లు రానురాను ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ఏ దేశమైనా ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఇటువంటి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి. ఎందుకంటే పరిశోధన, నవకల్పనలతోనే కొత్త తరహా ఉద్యోగాలు, వ్యాపారాలను సృష్టించగలుగుతాం. ఎప్పటికప్పుడు పరిశోధన ఫలాలను అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, గిరాకీని పెంచుకోవడం ద్వారా అంతర్జాతీయ విపణిలో పోటీపడే శక్తిని సమకూర్చుకోగలుగుతాం. ఈ నేపథ్యంలోనే శాస్త్ర సాంకేతిక రంగంలో పరిశోధన-అభివృద్ధి(ఆర్‌అండ్‌డీ)కి ఇండియా నిధులు పెంచుతోంది. 2010-11లో ఇందుకు రూ.60,197 కోట్ల స్థూల వ్యయం కాగా, 2020-21కల్లా అది రూ.1,27,381 కోట్లకు పెరిగింది. భారతదేశ ఆర్‌అండ్‌డీ వ్యయం దశాబ్దంపాటు జీడీపీలో 0.7శాతం దగ్గరే నిలిచిపోయింది. సాటి 'బ్రిక్స్' దేశాలైన దక్షిణాఫ్రికాలో అది 0.83శాతం, బ్రెజిల్‌లో 1.16శాతంగా ఉంది. ఇప్పుడిప్పుడే భారత్ కూడా ఎక్కువ నిధులను ఆర్‌అండ్‌డీకి కేటాయిస్తుండటం హర్షణీయం.

### రాశి కన్నా వాసి ముఖ్యం

విద్యాలయాలు ప్రచురించే పరిశోధనా పత్రాల సంఖ్యలో ఇండియాది నాలుగో స్థానం. 2024 క్వాకరెల్లి సైమండ్స్(క్యూఎస్) ఉత్తమ వర్సిటీల జాబితాలో 69 భారతీయ విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో మొదటి స్థానం దిల్లీలోని జేఎన్‌యూది. ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎస్సీ, ఎయిమ్స్‌లు పరిశోధన-అభివృద్ధికి తమవంతుగా ఊతమిస్తున్నాయి. 2017-22 మధ్యకాలంలో భారత్‌లో పరిశోధనా పత్రాలు 54శాతం మేర పెరిగాయి. ప్రపంచంలో అత్యధికంగా పీహెచ్‌డీలు మంజూరైన దేశాల్లో భారత్ మూడో స్థానాన్ని ఆక్రమిస్తోంది. అయితే, రాశికన్నా వాసి పెరగడం ముఖ్యమని ఇక్కడ గ్రహించాలి. ప్రపంచ మేధా హక్కుల సంస్థ(విపో) ప్రచురించే అంతర్జాతీయ నవీకరణ సూచీలో మొత్తం 133 దేశాలకుగాను భారత్ 2020లో 48వ స్థానంలో నిలిచింది. నిరుడు 39వ స్థానానికి చేరింది. పేటెంట్ దరఖాస్తుల సమర్పణలోనూ భారత్ ముందంజ వేస్తోంది. 2023లో 64,480 దరఖాస్తులతో ఆరో స్థానాన్ని ఆక్రమించింది. నేడు చైనా, అమెరికా, జపాన్, దక్షిణ కొరియాలు మేధా హక్కుల సాధనలో అగ్రగాములుగా నిలుస్తున్నాయి. భారత్ కూడా ఈ విషయంలో ముందడుగు వేస్తోంది. 2023 మార్చి నుంచి 2024 మార్చి వరకు ఇండియా పేటెంట్ కార్యాలయం 1,01,311 పేటెంట్లను మంజూరు చేసింది. భారత్‌లో మంజూరైన పేటెంట్లు లక్ష మార్కును దాటడం ఇదే మొదటిసారి. స్వదేశీ పేటెంట్ల దాఖలులో భారత్ ప్రపంచంలోనే ఏడో స్థానాన్ని ఆక్రమిస్తోంది. దీని వెనక ప్రభుత్వ ప్రోత్సాహం ఉందన్నది వాస్తవం. చంద్రయాన్, మంగళయాన్‌లతో సత్తా చాటుకున్న ఇండియా- నేడు అంతరిక్ష అన్వేషణలో అగ్రగామి దేశాల సరసన సగర్వంగా నిలుస్తోంది. సంపన్న దేశాల శాటిలైట్లను ప్రయోగించి ఆదాయాన్ని ఆర్జిస్తోంది. పీఎస్ఎల్‌వీ వంటి రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి సార్క్ దేశాల ఉపగ్రహాలనూ నిర్ణీత కక్ష్యల్లో ప్రవేశపెట్టడానికి సర్వసన్నద్ధంగా ఉంది. ఔషధ, బయోటెక్నాలజీ, రక్షణ, అణుశక్తి వంటి రంగాల్లోనూ అద్భుత విజయాలను నమోదు చేస్తూ తన శాస్త్రపరిశోధనా పటిమను చాటుకుంటోంది. భారత్ నిరుడు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ప్రపంచంలోనే తొలిసారిగా వ్యోమనౌకను దించిన ఘనతను సొంతం చేసుకుంది. వ్యోమగాములను కక్ష్యలోకి పంపడానికి గగన్‌యాన్ ప్రాజెక్టుతో ముందుకెళ్తోంది. 2024లో క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు ముందడుగు వేశారు. అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలిసి మలేరియా టీకా రూపకల్పనలో విజయం సాధించారు. హరిత హైడ్రోజన్ రంగంలోనూ భారత్ నిరుడు మంచి పురోగతి సాధించింది. అయితే, మనం సాధించాల్సింది ఇంకా చాలా ఉంది. శాస్త్రసాంకేతిక పరిశోధనల్లో నేడు ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com